వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 7, మే, 2023 16 పేజీలు

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 8లో..



# సందిగ్ధం

**నిలిచిపోయిన కొత్త కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ**

**రేషన్ కార్డుల్లో సవరణలకు లబ్ధిదారుల నిరీక్షణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదల కడుపు నింపే ఆహారభద్రత కార్డుల పంపిణీపై సందిగ్ధం నెలకొంది. కొత్త కార్డుల దరఖాస్తుల స్వీ కరణ ప్రక్రియ నిలిచిపోయింది. మార్పులు, చేర్పులకు కూడా అవకాశం లేకుండా పోయింది. వివిధ కారణాలతో తొలగింపునకు గురైన కార్డుల వినియోగదారులు కార్యాలయాల చుట్టూ ప్రదిక్షణ చేస్తున్నారు. మీసేవలో దరఖాస్తు చేసుకునే పోర్టల్ తెరచు కోవడం లేదు. గతంలో దరఖాస్తు చేసుకు నేందుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్ అందు బాటులో ఉండేది. ప్రస్తుతం అది లేకపోవ డంతో ఆరునెలలుగా బాధితులకు ఎదురు చూ పులు తప్పడం లేదు. కొత్తగా వివాహం చేసుకున్న వారి భార్యాపిల్లలకు సంబంధించి మా ర్పులు, సవరణలు జరగడం లేదు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నారు.

## తునికాకు బోనస్‌కు తూట్లు!



**కోట్ల నిధులు కొళ్ల గొట్టిన ఘనులు**

**తునికాకు కూలీల పొట్టగొట్టిన ఫారెస్టు అధికారులు**

**ఐదేండ్లుగా జాడలేని బోనస్ డబ్బులు**

**లబోదిబోమంటున్న కూలీలు**

**ఒక్కొక్క ఇంటికి వేల రూపాయలు ఎగనామం ..**

తాడ్వాయి, ప్రభాతవార్త : తునికాకు బోనస్ డబ్బులను ఇవ్వకుండా తూట్లు పెట్టిన సంఘటన ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో కలకలం రేపుతుంది. ప్రస్తుతం తునికాకు సీజన్ రానే వచ్చింది. ప్రతి వేసవికాలంలో మే నెల మొదటివారంలో తునికాకును సేకరిస్తారు. ఈ క్రమంలో తునికాకును సేకరించుటకు టెండర్లు పట్టిన కాంట్రాక్టర్‌లు ఆయా గ్రామాల వారీగా సందర్శించారు.

## తొమ్మిదేండ్లలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపాం



పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

## కేటీఆర్ చేతుల మీదుగా కెసిఆర్ కప్ ప్రధానం



బహుమతి అందుకుంటున్న జయగిరి టీం సభ్యులు









# తునికాకు బోనస్‌కు తూట్లు!

వారి వారి మకాంలను చూసుకుని తిష్టవేశారు. కానీ తునికాకు సీజన్ రేపో, ఎల్లుండో ప్రారంభమవుతుందని తెలవడంతో గ్రామాల వారీగా తునికాకు కూలీలు తునికాకు బోనస్ డబ్బుల వ్యవహారాన్ని నిలదీస్తున్నారు.

అడవిలో చెట్టు పుట్ట పెరిగి తునికాకు సేకరించుకుని ఫారెస్టు అధికారుల ద్వారా ప్రభుత్వానికి విక్రయించారు. కానీ గడిచిన 5 సంవత్సరాల కాలంగా కూలీలకు రావాల్సిన తునికాకు బోనస్ డబ్బులను చెల్లించకపోవడంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చాయని, ఫారెస్టు అదికారులకే కాజేశారని, ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి ఇంటిలో రూ.2వేల నుండి రూ.10వేల వరకు తునికాకు బోనస్ డబ్బులు వస్తాయని, ఈ విధంగా గ్రామంలో చూసినట్లు అయితే రూ.15 లక్షల నుండి రూ.30 లక్షలు వరకు ఉంటాయి. మండలం వారీగా చూసుకున్నట్లయితే కోటిన్నర రూపాయల వరకు నిధులు ఉంటాయని, మండలం వారీగా ఏడు రూట్‌లలో తునికాకు సేకరించారు. ఈ క్రమంలో తునికాకు బోనస్ డబ్బులు ఫారెస్టు అధికారులకే ఎగనామం పెట్టి మౌనంగా ఉన్నారని ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా వర్షాకాలంలో వ్యవసాయ పెట్టుబడులకు గాను తునికాకు బోనస్ డబ్బులు దోహదపడతాయని కూలీలంటున్నారు. ఉపాధి కల్పనతో పాటు వ్యవసాయ పెట్టుబడులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలుపుతున్నారు. లబ్ధి బకాయిలను ఆశ్రయించకుండా తునికాకు బోనస్ డబ్బులు ప్రతి ఇంటికి ఉపయోగపడుతున్నందున ప్రతి ఇండ్లలో సమస్యలు లేకుండా పోతున్నాయన్నారు. ఫారెస్టు అధికారులు చేస్తున్న అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కూలీలంతా రేంజ్ కార్యాలయాల వద్ద పలు దఫాలుగా సీపీయం పార్టీ ద్వారా ధర్నాలు చేశారు. ఇప్పటికైనా తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని కూలీలు కోరుతున్నారు.



## ఆహారభద్రత కార్డుల పంపిణీపై సందిగ్ధం

(మొదటి పేజీ తరువాయి..)

### నాలుగు దశల్లో ప్రక్రియ...

ఆహారభద్రత పథకం కింద పేద కుటుంబాలకు బియ్యం, చక్కెర, పప్పులు, గోధుమలు సరఫరా చేస్తున్నారు. గతంలో కార్డుల్లో ఏమైనా పొరపాట్లుంటే సవరణకు అవకాశం ఉండేది. కొత్తగా వివాహం చేసుకున్న వారి పేర్లను చేర్చడానికి అవకాశం ఉండేది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే క్షేత్రస్థాయిలో గిర్ధావరు, డిప్యూటీ తహశీల్దార్ పరిశీలిస్తారు. వీటిని క్షుణ్ణంగా తనిఖీచేసి మండల స్థాయిలో తహశీల్దారు ఆమోదం తెలిపి జిల్లా పౌరసరఫరాల శాఖకు నివేదిస్తారు. అక్కడ మరోసారి పరిశీలించిన తర్వాత జిల్లా పౌరసరఫరాల అధికారి ఆమోదముద్ర వేస్తారు. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే మార్పులు, చేర్పులు జరుగుతాయి. అయితే రెండేళ్లకు పైగా దరఖాస్తులకు మోక్షం లేదు. ఆరునెలలుగా ఆన్‌లైన్ ఆప్షన్ తెరుచుకోవడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

## శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల, మే6 ప్రభాతవార్త:**

తమలో దాగి ఉన్న విద్యానైపుణ్యాలను మెరుగు పరిచేందుకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల విద్యాశాఖాధికారి బి.పూల్‌చంద్ అన్నారు. శనివారం స్థానిక బంజారా సేవాసమితి పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిభిరాన్ని వారు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఈనెల6 నుండి జూన్2 వరకు విద్యార్థులకు వేధిక గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, హ్యాండ్ రైటింగ్ నైపుణాలను మెరుగుపరిచే విధంగా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం 8.30గం.ల నుండి మద్యాహ్నం 12.30గం.ల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వ సెలవుదినాల్లో మినహాయించి తరగుతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంగ్లీష్‌లో అనర్గలంగా మాట్లాడటం, గణితంపై అవగాహణ, చేతివ్రాతను మెరుగు పరుచుకొనేందుకు ఈతరగతులు ఎంతో ఉపయోగకరం అందుకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పిల్లల అల్పహారం కోసం 2వేల రూపాయలు విరాళంగా అందించి ప్రోత్సహించారు. దాతలు ముందుకు వచ్చి శిక్షణ శిభిరానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు ఆర్.వెంకట్రావ్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ రామచంద్రు, మాళోత్ శివ, సీతారామిరెడ్డి, బిఎస్ఎస్ పాఠశాల సిబ్బంది సేనా, రమేష్, విద్యార్థులు, తదితరులున్నారు.




## అనుమతి లేకుండా నిర్మాణం చేయడం సరికాదు

### వెంటనే పనులు నిలిపి వేయాలి

### ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి రాజమౌళి



**నర్సంపేట, మే 6, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా పంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టడం సరికాదని నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని మండలంలోని రాములునాయక్‌తండా ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి రాజమౌళి నిర్మాణ దారునిపై శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాములు నాయక్‌తండా పంచాయతీ పరిధిలోని నర్సంపేట వరంగల్ రహదారి పక్కన అనుమతి లేకుండా పంక్షన్‌హాల్ నిర్మాణం చేపడుతున్నారనే ఆరోపణలు రావడంతో కార్యదర్శి శనివారం సందర్శించి అక్కడ చేపడుతున్న నిర్మాణ పనులను అడ్డుకున్నారు.

ఇదే సమయంలో అక్కడికి వచ్చిన యజమాని డాక్టర్ రాజారామ్‌ను గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా నిర్మాణం చేపడుతారని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం స్థలానికి సంబందించి నాలా పర్మిషన్ తీసుకోవాలని అన్ని రకాల డాక్యుమెంట్లతో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. నిర్మాణం చేసేది ఫంక్షన్‌హాల్ అయినందున భూ విస్తీర్ణ మ్యాప్ ప్రధాన రహదారికి చెక్‌బ్యాక్, పార్కింగ్ స్థలం, ఇతర మౌళిక వసతులకు సంబందించిన ఆధారాలు ఉండాలన్నారు. ఇలాంటి సౌకర్యాలు ఇక్కడ లేవని పూర్తిగా నిబంధలనకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతుందన్నారు.

అదేవిధంగా మరోపక్క ఎస్సారెస్పీ కాల్వను ఆక్రమించి నిర్మాణం చేయడం చట్టవిరుద్ధమన్నారు. ఇట్టి విషయమై ఇప్పటికే రెవిన్యూ, పంచాయతీ అధికారులు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇప్పటికైనా పనులు నిలుపకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్దీకరించాలి



**గార్ల, మే6 ప్రభాతవార్త:**

గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను తక్షణమే క్రమబద్దీకరించాలని వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డియాండ్ చేశారు. రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న నిరవదిక సమ్మె శనివారం తొమ్మిదవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన సమ్మెశిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి కార్యదర్శులు చీపురులతో రోడ్లు ఊడ్చుతు విన్నూత్నంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఊడ్చి సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పంచాయితీ కార్యదర్శుల ప్రభుత్వ ప్రొబేషన్ కాలం ముగిసిపోయిందని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం క్రమబద్దీకరించకుండా కాలయాపన చేయడం ప్రభుత్వానికి సరికాదన్నారు. ఇప్పటికైనా జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్దీకరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గురించాలని డిమాండ్ చేశారు.

### ఏఐఎస్ఎఫ్ సంఘీభావం:

ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షులు మాగం లోకేష్ నిరవదిక సమ్మె శిభిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపి, తక్షణమే ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కార్యదర్శులు కిషన్‌నాయక్, రామకృష్ణ, సరిత, సరస్వతి, లలిత, మంగిలాల్, వెంకటేష్, క్రాంతి, కిషోర్, రమేష్, కిరణ్, వెంకటేశ్వర్లు, వెంకటేష్, తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల, మే6 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత, సులభతరమైన కాన్పులను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కోట్యానాయక్ తండా సర్పంచ్ బాణోత్ శ్రీను, వైద్యాధికారి డాక్టర్ అవినాష్ కోరారు. మండల పరిధి ముత్తితండా గ్రామంలో ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మాత, శిశు సంరక్షణ అవగాహన కార్యక్రమంలో వారు సురక్షిత కాన్పులపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వైద్యులు అవినాష్ మాట్లాడుతు గర్బిణీస్త్రీలు ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకొని తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. పుట్టిన బిడ్డకు సూచించిన విధంగా క్రమం తప్పక టీకాలు వేయించాలని, ఇతర వ్యాధుల నుండి పిల్లలను రక్షించుకోవాలని సూచించారు. ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు ఉన్నవారు తప్పక తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ రాధాకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి గనేష్, ఏఎన్ఎంలు జ్యోత్స్న, ఇంద్రజ, ఆశావర్కర్లు, తదితరులున్నారు.



# కారు మోజులో యువతకు తప్పిన పెను ప్రమాదం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 06:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో యువకులు కారును అతివేగంతో నడపడంతో అదుపు తప్పి బోల్తా పడిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. వివారాల్లోకి వెళ్తే హన్మకొండ నుండి కరీంనగర్‌కు స్నేహితుల శుభకార్యానికి వెళున్న క్రమంలో వేగంతో వస్తున్న కారు ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. అదృష్టావాత్తు కారులో ఉన్న యువకులకు ఎలాంటి ప్రమాదం జరగక పోయే సరికి అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై వివరాలు సేరించినట్లు తెలిపారు



# ఛలో సరూర్ నగర్ యువ సంఘర్షణ సభ విజయవంతం చేయండి



**ఏటూర్‌నాగారం, మే 06, ప్రభాతవార్త:** ఛలో సరూర్ నగర్ యువ సంఘర్షణ సభ విజయవంతం చేయండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ శక్తి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాబ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ ఈ నెల 8న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే యువ సంఘర్షణ సభకు నిరుద్యోగులు, యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ములుగు నియోజకవర్గ శాసన సభ్యురాలు సీతక్క ఆదేశాల మేరకు సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల అధికార ప్రతినిది ముక్కెర లాలయ్య, వావిలాల చిన్న యల్లయ్య, ఉప సర్పంచ్ కర్ల అరుణ, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,గౌష్, సులేమాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ ప్రవీణ్ తల్లి మృతి

### పరామర్శించిన కుడుముల లక్ష్మీనారాయణ



**మంగపేట మే6, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్ తల్లి విజయరాణి అనారోగ్యంతో మృతి చెందడంతో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ హాజరై ప్రవీణ్ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిమ్మగడ్డ ప్రవీణ్ తల్లిగారు కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కుడుముల లక్ష్మీనారాయణ, గుండేటి రాజూయాదవ్, జీవ వైవిధ్య డైరెక్టర్ కర్రి శ్యామ్‌బాబు, చదలవాడ సాంబశివరావు ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించారు ఆయనకు ధైర్యాన్ని చెప్పారు. ఆయన వెంట చిట్టిమల్ల సమ్మయ్య, పోలిన హరిబాబు, రాజమల్ల సుకుమార్, మంచాల నాగేంద్ర, కర్రి శ్రీను, ధర్మరాజు, కిరీటి, జానపట్ల విష్ణు, బోడ శ్రీను, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలి



**ఏటూర్‌నాగారం, మే 06, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, గురుకుల బాలికల డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ ఆర్తీ అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల స్పోర్ట్స్ పాఠశాలలో ఏప్రిల్ 22 నుంచి మే 6వ వరకు 15 రోజుల పాటు స్పార్కిల్స్ సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశం శనివారం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ వెంకటేశ్వరరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్తీ హాజరై విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, అన్ని తీన్స్ గురించి మరియు సాంఘీక గిరిజన సంక్షేమ ఏకలవ్య సంస్థలకు దాదాపు 200 మంది విద్యార్థులు వెస్టర్న్ డ్యాన్స్, కంప్యూటర్ స్కిల్స్, ఆర్ట్స్ అండ్ లైఫ్ స్కిల్స్ గురించి వారు నేర్చుకున్నవాటిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల కంప్యూటర్ పేకల్టీ అమూల్య, అరుణ్, భాస్కర్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు ఉపాధికూలి అస్వస్థత



**దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త**

ఎండ తీవ్రతకు మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామి పథకం కూలీ అస్వస్థతకు గురైన సంఘటన మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన తడుక చంద్రమౌళి అనే ఉపాధికూలీ ఈ రోజు ఉపాధిపనిలో భాగంగా గ్రామ శివారులోని కంచర్ల చెరువు వద్దకు ఆయన గ్రూప్ సభ్యులతో కలిసి పనులకు వెళ్లారు. ఈ క్రమంలో ఎండ తీవ్రత ఎక్కువై తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే గమణించిన తోటి కూలీలు చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి తీవ్రంగా ఉండటంతో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న తడుక చంద్రమౌళిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## డిగ్రీ విద్యార్థి మృతి దస్తగిరిపల్లిలో విశాదచాయలు



**నల్లబెల్లి, మే 6, ప్రభాతవార్త**

హన్మకొండలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న మండలంలోని దస్తగిరిపల్లె గ్రామానికి చెందిన సంగి మొగిళి- శాంత దంపతుల కూతురు స్వాతి(20) శుక్రవారం సాయంత్రం హైర్ డ్రై అనే పదర్థాం త్రాగడంతో గమనించి తోటి విద్యార్థులు ఎంజిఎం ఆసుపత్రికి తరళించారు. శనివారం చికిత్స పొందుతూ స్వాతి మృతిచెందడంతో దస్తగిరిపల్లె గ్రామంలో విశాదచాయలు అలుముకున్నాయి. కూలి పనిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తూ కూతురిని చదివిస్తున్న సంగి మొగిళి కుటుంబాన్ని చూసి ఆయన కూతురు మృతిచెందడంతో గ్రామస్తులు కన్నీటి పర్యాంతమయ్యారు. స్వాతి మృతికి గల కారణాలు తెలియరాలేదని గ్రామస్తులు పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బాలుర మిస్సింగ్ కేసును 6గంటల్లో చేదించిన పోలీసులు

**మహబూబాబాద్, మే6, ప్రభాతవార్త**




జిల్లాకేంద్రంలోని గుంట్లకుంట కాలనీకి చెందిన ప్రేమ్‌కుమార్(10), వినోద్‌కుమార్(8) ఇద్దరు బాలురు 5వ తేదీ ఉదయం 8గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో వారి తల్లిదండ్రులు శనివారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తమై అడిషన్ ఎస్పి జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో స్పెషల్‌టీమ్స్, బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బందితో పట్టణం మొత్తం గాలింపు చర్యలు చేపట్టారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, దాబాలు తనిఖీ చేశారు. తల్లిదండ్రులు, బందువులను విచారించగా వారు ఇచ్చిన సమాచారం మేరకు పిల్లలు కచ్చితంగా ఎదో ఒక రైలు ఎక్కి వెళ్లి ఉంటారని భావించి రైల్వే పోలీసులను అప్రమత్తంగా చేసి సిసి కెమెరాల ద్వారా పట్టణాన్ని జల్లెడ పట్టారు. ఖమ్మం రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న పిల్లలను విచారించగా వారు వీరే అని పిల్లలు దొరికినట్లు నిర్ధారించుకున్నారు. అనంతరం ఖమ్మం నుండి పిల్లలను తీసుకొని వచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇట్టి కేసును పిర్యాదు చేసిన 6గంటల్లో చేదించిన టౌన్ డిఎస్పి రమణబాబు, సిఐ సతీష్, పోలీస్ సిబ్బందిని ఎస్పి అభినందించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**దేవరుప్పుల, మే6 ప్రభాతవార్త :**



మండలంలోని కోలుకొండ గ్రామంలో యామగాని యాదగిరి అనారోగ్యంతో మృతిచెందగా బీజేపీ నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు యామగాని అశోక్, అనిల్, నాగయ్యలను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షుడు బాగాల నవీన్‌రెడ్డి, బండిరాజు, కేమిడి బాబు, రాజు, సదానందం పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**TENDER NOTICE**

The tenders are invited through GeM Portal for Annual Contract for providing Security Guards/ Peon at Area Offices under Regional Office, Secunderabad from Reputed Man Power Services. The Bid may be downloaded from NSC website www.indiaseeds.com. The last date for submission of Bids is **29.05.2023 at 2.00 P.M. and will be opened on same day at 2.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule/ website. Any changes will be placed only on NSC web-site.

No. 6(2)/HR/NSC–HYD/2023-24
DATED 04.05.2023

(A BRITTO)
REGIONAL MANAGER

# కాటారం వార్త

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

-రైతులు అధైర్యపడొద్దు..

అండగా ఉంటాం...

-ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభంలో జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్



మల్హర్‌రావు, మే 6, ప్రభాతవార్త

ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని తాడిచర్లలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మాట్లాడుతూ..ప్రకృతి ప్రకోపిస్తే, రైతులు నిండా మునుగుతుంటే, అకాల వర్షాలు రైతాంగాన్ని అతలాకుతలం చేస్తుంటే, దేశంలో ఎక్కడా లేని విధంగా ఎకరాకు రూ.10వేల పరిహారాన్ని కేసిఆర్ ప్రకటించారని తెలిపారు. చివరకు ధాన్యం తడిసిపోయి మొలకెత్తుతుంటే, దాన్ని కూడా కొనుగోలు చేస్తామని ప్రకటించారని తెలిపారు. ప్రతిపక్షాలు మాత్రం లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, ప్రతిపక్షాలను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లేనని ఎద్దేవా చేశారు. రైతులు అధైర్య పడొద్దని తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు సమన్వయ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, మంథని మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, ఏఈఓ శిరీష, పిఏసిఎస్ డైరెక్టర్లు మల్కా రాజేశ్వర్ రావు, సురేష్, ఒన్న తిరుపతి రావు, సర్వ నాయక్, సుంకు రాము, కో-ఆప్షన్ మెంబర్ ఆయూబ్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, నాయకులు రవి, యాదగిరి రావు, అర్ని సత్యనారాయణ, బూడిద మల్లేష్, బండ రాజు, బాలయ్య పాల్గొన్నారు.

### ప్లాట్లుగా విభజించి అమ్ముతున్న ప్రభుత్వ భూమి స్వాధీనం

కాటారం, మే 6, ప్రభాతవార్త




ప్లాట్లుగా విభజించి అమ్ముతున్న ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వాధీన పర్చుకున్నట్లు కాటారం తహశీల్దార్ ఎక్కాటుల జివాకర్ రెడ్డి తెలిపారు. కాటారం మండలంలోని పోతుల్వాయిలో గల సర్వే నంబర్ 234లో 2ఎకరాల 35గుంటల ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విభజించి అమ్ముతుండడంతో తహశీల్దార్ జివాకర్ రెడ్డి, గిర్దావర్ వెంకన్న, విఆర్ఏలు క్షేత్ర స్థాయికి వెళ్లి అట్టి భూమిని స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు.

### భూమి పూజ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కాటారం, మే 6, ప్రభాతవార్త



మున్నూరు కాపు కాటారం మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్ ఆధ్వర్యంలో కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపిటీసీ తోట జనార్దన్ చేతుల మీదుగా మున్నూరు కాపు కాళేశ్వరం నిత్యాన్నదాన సత్రం భూమి పూజ వాల్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మహేష్, ట్రస్ట్ సభ్యులు చింతపండు మహేందర్, సొగర్ల రాజు, మున్నూరు కాపు కులస్తులు అడువాల లక్ష్మణ్, అడువాల మొగిలి, పసుల రాంచందర్, తోట రాజబాబు, తోట రాజయ్య, తోట వెంకటస్వామి, దేవేందర్, చీమల రమేష్, కొత్త రాజేందర్, పసుల శంకర్ పాల్గొన్నారు.

### పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కాటారం, మే 6, ప్రభాతవార్త



మండలంలోని ధన్వాడ, శంకరాంపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు సిఎం కేసిఆర్ అని అన్నారు. అకాల వర్షాలతో రైతులు అతలకుతలం అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ధన్వాడ, శంకరాంపల్లి సర్పంచ్‌లు జంగిలి నరేష్, అంగజాల అశోక్ కుమార్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, పిఏసిఎస్ సిఈఓ ఎడ్ల సతీష్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ తులిసెగారి శంకరయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ ఐలయ్య, రాజు నాయక్, దోలి అర్జయ్య, నవీన్, బొద్దు ఆశయ్య, కొండ రాము, కోటపర్తి శ్రీనివాస్, చల్ల బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

### సర్పంచ్ మల్లికను పరామర్శించిన పుట్ట మధు

మహాముత్తారం, మే 6, ప్రభాతవార్త



మండలంలోని పర్లపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచ్ మల్లికను శనివారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ఈసందర్భంగా వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. వారి వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 15నుండి మండల స్థాయి సిఎం కప్ పోటీలు

-ఆసక్తి గల క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

మల్హర్‌రావు, మే 6, ప్రభాతవార్త

ఈనెల 15నుండి 17వరకు తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటి సారిగా తలపెట్టిన సిఎం కప్ 2023పోటీలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు క్రీడా పోటీల నిర్వాహణకు మండల క్రీడల కమిటీ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ నరసింహమూర్తి ఆధ్వర్యంలో శనివారం క్రీడా పోటీల నిర్వాహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..100మీటర్ల పరుగు పందెం, 200మీటర్ల పరుగు, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలను మల్లారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పిఈటీ జి.యోగానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఫోన్ నంబర్ 9063140840ను సంప్రదించాలని, 15సంవత్సరాల వయసు నుంచి 36సంవత్సరాల వయస్సు గల స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే ఆసక్తి కలిగిన వారు వ్యక్తిగతంలగా టీముల వారీగా ఈనెల 14న సాయంత్రం 4గంటల లోపు వారి టీము వారిగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పరికేశవ రావు, మల్లారం జడ్పీహెచ్ఎస్ పిఈటీ యోగానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

### శ్రమదానంతో పంచాయతీ కార్యదర్శుల నిరసన

చిట్యాల, మే 6, ప్రభాతవార్త

తమ న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంకు 9వ రోజుకు చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శ్రమదానం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సంఘం నాయకులు వినోద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సునందరెడ్డిలు మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు గత నాలుగేండ్లుగా కృషి చేసిన తమకు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు. సిఎం కేసిఆర్ తమ గోడును ఆలకించి తమ సర్వీస్‌కు అనుగుణంగా రెగ్యులర్ చేసి తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

### బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న జిఎస్ఆర్

చిట్యాల, మే 6, ప్రభాతవార్త



మండలంలోని జడల్‌పేట గ్రామంలో శ్రీ భూలక్ష్మీ, మహాలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవార్లను దర్శించుకొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలను సుఖసంతోషాలతో చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కామిడి రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి, కర్రు ప్రతాపరెడ్డి, గుడి రాజిరెడ్డి, శ్రీనివాసు నాయక్, ఆనందం, రవి, అంకూష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

### కార్యదర్శుల సమ్మెకు బిఆర్ఎస్ నాయకుల సంఘీభావం

మల్హర్‌రావు, మే 6, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన శాంతియుత సమ్మెను మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో 9వ రోజు సమ్మె కార్యక్రమం నిరవధికగా కొనసాగిస్తున్నారు. కాగా ఈసమ్మెకు శనివారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోట రవి, వాల యాదగిరి రావు, బత్తుల తిరుపతి తదితరులతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయడం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం కోసం తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులకు పంచాయతీ కార్యదర్శుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

### పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న పిఏసిఎస్ ఛైర్మన్ పూర్ణచంద్రా రెడ్డి

గణపురం, మే 6, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో ఏఈఓ పొనగంటి ప్రణయ్ సోనీ కుమారుడు విశ్వజిత్ చంద్ర మొదటి పుట్టినరోజు వేడుకలో పిఏసిఎస్ ఛైర్మన్ పూర్ణచంద్రా రెడ్డి పాల్గొని చిన్నారుడిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ సిఈఓ వజీర్, భిక్షపతి, చెన్నాబోయినా కృష్ణ, పుట్ట సురేష్, కుంట మహేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# గొర్రెలకు బదులుగా నగదు పంపిణి చేయాలని మంత్రి వినతి

*రాయపర్తి, మే 6, ప్రభాతవార్త*

రెండవ విడత గొర్రెల పంపిణిలో భాగంగా గొల్ల కురుమలకు గొర్రెలకు బదులుగా నగదు పంపిణి చేయాలని కోరుతూ తెలంగాణ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జీఎంపీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, రాయపర్తి మండల అధ్యక్షులు చందు మల్లేష్‌యాదవ్, చిన్నాల రాజబాబు, బండి రాజబాబు, జీఎంపీఎస్ మండల నాయకులు



చందు లింగయ్య, పెరికేడు సొసైటి అధ్యక్షులు బండి కుమార్, తెలంగాణ ఉద్యమకారుడు పనికిరా మల్లయ్య, కసరబోయిన రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే6 ప్రభాతవార్త :*




తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి శనివారం కేయూ పరిపాలన భవనం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్డి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెకర్చర్స్ అసోసియేషన్ డాక్టర్ మధుకర్‌రావు, చీకటి శ్రీనివాస్, మంజుల, కిషన్, డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్‌బ్రహ్మయ్య, డాక్టర్ సుచరితపాల్, డాక్టర్ భాగ్య, డాక్టర్‌సుజాత, డాక్టర్ వీణ, డా.బ్రహ్మయ్య, వాణిశ్రీ, విజయ్‌కుమార్, అనిల్‌కుమార్,దయాకర్ శశిధర్ పాల్గొన్నారు.

## యూనివర్శిటీ ప్రధానం వ్యక్తులు కాదు

*ఎడ్యుకేషన్ కేయూ, మే6 ప్రభాతవార్త :*



యూనివర్శిటీ ప్రధానం-వ్యక్తులు కాదు అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్యతాటికొండ రమేష్ అన్నారు. ఈనెల 25, 26,27తేదీలలో న్యాక్ బృందం రాక నేపథ్యంలో ముందస్తుగా తీసుకోవాల్సిన పనులను సమీక్షించడానికి రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన, విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ఉదయం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమన్వయం, సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, కొంత మేధో మధనం జరగవలసిందే కానీ ప్రతీరోజు వారి చర్యగా చేపట్టినట్లయితే చివరి నిముషం హడావుడిగా ఉండదన్నారు. పాజిటీవ్ ధీమా ఉన్నప్పటికీ అప్రమత్తత అవసరం అన్నారు. సిలబస్ మార్పులను, విభాగ బలాలను పవర్‌పాయింట్‌లో చూపాలన్నారు. యూనివర్శిటీలో పండగ వాతావరణం నెలకొల్పాలని అన్నారు. వైస్ ఛాన్సలర్ అకాడమిక్ అడ్వయిజర్ ఆచార్య ఎన్.గోపికృష్ణ, క్వాలిటేటివ్‌పై దృష్టిపెట్టాలన్నారు. ఆచార్య పి.కృష్ణమాచారి ప్రతి డిపార్ట్‌మెంట్‌లో తమ అచివ్‌మెంట్‌లను ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఎస్.నరసింహచారి, ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, పూర్వ విద్యార్థులు సమ్మేళనాలు ఏర్పాటు చేయాలని, పూర్వ విద్యార్థులు, అసోసియేషన్‌లను రిజిస్టర్ చేయించాలని అన్నారు. బోధనా, ఒప్పంద, పార్ట్‌టైం, అడ్జెంక్ట్ ఫాకల్టీ పాల్గొన్నారు.

## ప్రధాని మోడిపై చేసిన వాఖ్యలను ఖండించిన రావుల కిషన్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



శుక్రవారం కాజీపేటలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటిఆర్ దాస్యం వినయ్‌భాస్కర్‌లు, బిజెపిపైన, ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మీద చేసిన వాఖ్యలపై హరిత హోటల్‌లో బిజెపి సీనియర్ నాయకులు రావుల కిషన్, రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవినాయక్, శ్రావణ్‌యాదవ్‌లతో కలిసి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ మీద మాట్లాడితే మోడి అంతటి నాయకులము అవుతామని కలకంటున్నారు. కానీ మోడి ఒక శిఖం లాంటి వ్యక్తి ఆయన మీద మాట్లాడితే ఆకాశం మీద ఉమ్మేసినట్లే అన్నారు. కేటిఆర్ కానీ ఇంకెవరైనా ఇంకోసారి ప్రధాని గురించి మాట్లాడితే గుండుకొట్టిస్తామన్నారు. కేటిఆర్ మోడి 15లక్షలు ఖాతాల్లో వేస్తానన్నట్లు ఆధారాలు చూపిస్తే శాశ్వతంగా రాజకీయాల్లో నుండి తప్పుకుంటా అన్నారు. మా రాష్ట్ర అధ్యక్షుడి పట్టుకొని పిచ్చోడు అనడం ఎంత వరకు సమంజసమన్నారు. బండి సంజయ్‌కుమార్ పిచ్చోడు కాదు మీ పిచ్చిని, పిసను పైత్యాన్ని దించే మందు ఆయన అన్నారు. నిన్ను మీ నాన్న నియమిస్తే వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యావు, కానీ బండి సంజయ్‌కుమార్ స్వశక్తితో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అయ్యారన్నారు. నిన్ను ఎమ్మెల్యేను చేయడం కోసం కేకే మహేందర్‌రెడ్డి అనే ఉద్యమకారుడి గొంతు కోస్తే నువ్వు ఎమ్మెల్యే అయ్యావు. కానీ బండి సంజయ్‌కుమార్ ప్రజాభిమానంతో ఎమ్మెల్యే అయ్యారన్నారు. కాజీపేటలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమ్మేళనమో, పార్టీ ఆఫీసు ప్రారంభమో, మరి ఎంటో కానీ పేరు ఏదైనా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం కోసం ఏర్పాటు చేసిన సభలాగా అనిపించిందన్నారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు బిఆర్ఎస్ పార్టీ మానుకోవాలని వారు హెచ్చరించారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**- ఎంపిపి పద్మ సైదేశ్వరరావు**

*మేళ్ళచెరువు మే 6 ప్రభాతవార్త*

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శనివారం తమ న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీల జూనియర్ కార్యదర్శుల సమ్మెకు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతి నిధులందరు మద్దతు తెలిపారు. సమ్మె శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వర రావు మాట్లాడుతూ గ్రామపంచాయితీల జూనియర్ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యదర్శులకు సంఘీభావం, మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామ పంచాయితీల ప్రజాప్రతినిధులు కార్యదర్శులకు రూ.45వేల ఆర్థిక సహాయం అందజేశారు. జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

*రాయపర్తి, మే 6, ప్రభాతవార్త*



మండలంలోని సూర్యతండా గ్రామంలో శనివారం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మునావత్ నారాయణకుమారుడు మహేందర్- సోనియా వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, విఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ అమ్మి మాంజ్యానాయక్, ఎంపిటిసి వెంకన్న, జానునాయక్, వసుంధర్, అశ్రఫ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో స్పార్క్‌లెస్ క్యాంప్

*పర్వతగిరి, మే 6, ప్రభాతవార్త*



సెక్రటరీ, టీఎస్‌డ్బ్ల్యూఆర్ఇఐ సొసైటి, హైదరాబాద్ ఇచ్చిన సూచనల ప్రకారం మేము టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసి(జీ) పర్వతగిరి, వరంగల్ జిల్లా సమ్మర్ స్పార్క్‌లెస్ క్యాప్ 2023 ని నిర్వహించాము. సొసైటి ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం 15 రోజులు ఉంటే 22-04-2023 నుండి వరకు నిర్వహించడం జరిగినది, ఈ స్పార్క్‌లెన్ క్యాంపు అద్భుతమైన వేడుకలతో ముగిసింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, వరంగల్ పావీణ్య, ఐఏఎస్ శ్రీమతి, కోమి ఎంఆర్వో పర్వతగిరి, కే. అలివేలు, డీఎస్-1 విద్యావేత్త శ్రీ, శ్రీనివాస్, ఎంపివో, ఎండి సర్వర్, మహేంద్ర, ఎం.రాజు, శ్రీమత, మాలతి సోమేశ్వర్, కమల తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఫుడ్ ప్రాజెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల ప్రోత్సహం అందిస్తున్నాయని, పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రోత్సాహకులు ముందుకు రావాలని, జిల్లా అధికారులు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి కేంద్రం తయారీ సంస్థల క్రమబద్ధీకరణ జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ భవన్లో ఫుడ్ ప్రాజెసింగ్ కమీషనర్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ్ ప్రాజెసింగ్ యూనిట్‌ల కోసం ప్రభుత్వాలు వివిధ పథకాల కింద అంఇస్తున్న తోడ్పాటు గురించి లబ్ధిదారులకు వివరించారు. ఇందులో భాగంగా బ్యాంకుల నుండి రణ సదుపాయం పొందేందుకు కనీస అర్హతలు, విధి విధానాలు, ఇతర పథకాలు వంటి ప్రయోజనాల గురించి వివరించారు. సూక్ష్మ పరిశ్రమల స్థాపన కోసం ఉపయుక్తంగా నిలిచే అధునాతన యంత్ర పరికరాల గురించి తెలియజేశారు. జీఎం ఇండస్ట్రీస్ వరంగల్ హరిప్రసాద్ జీఎం ఇండస్ట్రీస్ వరంగల్ నరసింహమూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, హనుమకొండ డిఆర్డీఏ పీడీ శ్రీనివాస్, వరంగల్ డీఆర్‌డీఏ పీడీ నాగపద్మజ, మెప్మా పీడీ భద్రునాయక్,హెచ్‌ఎన్‌కే ఎల్‌డి శ్రీనివాస్, వంగల్ ఎల్‌డీఎం రాజు, భూపాలపల్లి ఎల్‌డీఎం తిరుపతి, ఇండియన్ టిఎస్ ఎఫ్‌పిఎస్ రవితేజ, ఉమ్మడి వరంగల్ జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుల సంఘ భవనాల నిర్మాణాలపై తప్పుడు ఆరోపణలు సరికావు

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్**



నర్సంపేట, మే 6, ప్రభాతవార్త
కుల సంఘ భవనాలపై కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం. నర్సంపేట అభివృద్ధి నిరోధకులుగా ఉండి అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక దొంతి మాధవరెడ్డి తమ చోట మోటా నాయకులతో కోర్టులో కేసులు వేసి జరుగుతున్న పనులను ఆపుతున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అన్నారు. ఈ రోజు ఆర్అండ్బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల కాలం నుండి కుల సంఘాల భవనాల నిర్మాణాలు జరగకుండా ఆపింది నువ్వే ఇప్పుడు మరొక దొంగ నాటకంతో ఆప పోయే ప్రయత్నం చేస్తున్నది నువ్వే కుల సంఘ భవనాలు నిర్మాణాలు జరుగితే ఎక్కడ బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యేకి పేరు వస్తదో అనే కుటిల బుద్ధితో కోర్టులో కేసు వేసింది. కాంగ్రెస్ నాయకుడు కాదా దీనికి సమాధానం చెప్పాలి. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోర్టులో కేసు ఉండగా ఎస్‌డిఎఫ్ స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ కింద 50 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి 22 కుల సంఘ భవనాలకు టెండర్ పిలిసి ముగ్గు పోయి నిర్మాణాలు జరుగుతుంటే కళ్లుండి చూడలేని కబోదుల్లాగా మాట్లాడటం సరికాదని ఏ జీవోలో కూడా సంఘానికి ఉన్న స్థలము మున్సిపాలిటికి రిజిస్ట్రేషన్ చేయాలని లేదని అది కేవలం ఆ యొక్క సంఘం నిర్మాణం అయ్యేంతరకే మున్సిపల్ పర్యవేక్షణ ఉంటుందని తదుపరి ఏ కులానికి కేటాయించబడితో ఆ కులం వారే నిర్మాణ చేసుకోవచ్చని స్పష్టంగా చెప్పిన తప్పుడు సమాచారం బయటికి చెప్పి కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్ని కుల సంఘాల బాంధవులు గమణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుంటి కిషన్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మినుముల రాజు, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, ఎండి.పాషా, బిఆర్‌టియు అధ్యక్షులు గోనె యువరాజు బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్‌రెడ్డి, నాయకులు రావుల సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, జాగృతి వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భయాన్ని వీడి భరోసాగా ఉండాలి

**- ఎమ్మెల్యే పెద్ది**

చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త
ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు భయాన్ని వీడి భరోసాగా ఉండాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. ఇలాంటి ప్రకృతి వైపరిత్యాలు జరగడం విచాకరమన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు అండగా నిలుస్తుందన్నారు. అలాగే ధాన్యం తడిచినప్పటికి కొనేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రైతులు దళారుల వద్దకు వెళ్లకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం విదించిన కనీస గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి వెంటనే వారికి డబ్బులు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాదావత్ విజేందర్, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, మురహరి రవి, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్‌లు కుండె మల్లయ్య, రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, సొసైటి సీఈవో రవి, ఎఐవో స్మిత తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, మే 6,ప్రభాతవార్త



మండలంలోని దాసరిపల్లి గ్రామంలో తాడిచెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట ఎక్సైజ్ సిఐకి ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన బుడగొండ బిక్షపతి అనే వ్యక్తి ఎవరి అనుమతి తీసుకోకుండా ఈ నెల ఐదున గ్రామంలో 8 తాడి చెట్లను నరికి వేశాడని ఆరోపించారు. అతనిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్‌కోరారు. ఆయనతో పాటు గౌడ సంఘం గ్రామాధ్యక్షుడు వల్లాల శేఖరయ్య, మోకుదెబ్బ నాయకులు గంప రాజేశ్వర్‌గౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, గోపగాని వెంకన్నగౌడ్, శీలం వీరన్నగౌడ్, సూలూరి హరిప్రసాద్‌గౌడ్, వల్లాల అంకూస్‌గౌడ్, సుద్దాల శేఖరయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త
మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాషబోయిన మహేందర్, జైహింద్‌తో పాటు పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోడ బద్దునాయక్, మంద జనార్ధన్, కందికొండ విజయ్‌కుమార్, బాషబోయిన రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో హనుమాన్ భక్తుల నగర సంకీర్తన



చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త
చెన్నారావుపేట మండల కేంద్రంలో శనివారం సాయంత్రం హనుమాన్ భక్తులు నగర సంకీర్తన చేపట్టారు. ముందుగా గ్రామంలోని ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురు స్వాముల సమక్షంలో గ్రామంలో హనుమాన్ పాటలు పాడుతూ భజనాలు చేస్తూ సందడి చేశారు. అడుగడుగున హనుమాన్‌ను స్మరించుకుంటూ భక్తులు ప్రదర్శన నిర్వహించారు. పలువురు గ్రామస్తులు వీరికి ఎదురు వచ్చి హారతులు అందించి స్వామివారిని దర్శించుకున్నారు.

## జయముఖిలో ఎనర్జీ సొసైటి డే వేడుకలు

చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త
స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఐఈఈఈ పవర్ అండ్ ఎనర్జీ సొసైటి డే-2023 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని కళాశాలలో ఐఇఇఇ విద్యార్థులు అధ్యాపకుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఐఈఈఈ అంతర్జాతీయ సంస్థ అని దాని ద్వారానే కళాశాలలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఎంతో మంది స్కాలర్‌షిప్ పొంది విదేశాలలో ఉన్నత చదువుల్లో రాణిస్తున్నారన్నారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అకాడమిక్ డీన్ హమీద్‌పాషా, సంధ్యారాణి, రజినికుమార్, జవహార్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శ్రమదానం



నర్సంపేట, మే 6, ప్రభాతవార్త
తొమ్మిదవ రోజు నిరవదిక సమ్మెలో భాగంగా శనివారం నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా సమ్మెలో పాల్గొన్న జేపీఎస్, ఓపీఎస్‌లు అందరు మండల పరిషత్ కార్యాలయం నర్సంపేటలో శ్రమదాన కార్యక్రమం చేశారు. ఈ రోజు దేశవ్యాప్తంగా మన తెలంగాణ పల్లెలు ఇంత పచ్చదనం పరిశుభ్రంగా విరాజిల్లుతూ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచి పలు అవార్డులను గెలుచుకోవడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతగానో ఉందన్నారు. దేశంలోనే ఇంత గొప్పగా పలు అవార్డులు సొంతం చేసుకోవడంలో ముఖ్య భూమిక పోషించి పంచాయతీ కార్యదర్శులు వారి యొక్క సర్వీస్ క్రమబద్ధీకరణ సమ్మెకు వెళ్లడం చాలా భాదాకరమన్నారు. కావున ప్రభుత్వం వారి న్యాయబద్ధమైన డిమాండ్ పట్ల ఇప్పటికైనా స్పందించి జీవో విడుదల చేయాలని నర్సంపేట డివిజన్ జేపిఎస్, ఓపీఎస్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో మధు, రాజ్‌కుమార్, రాంబాబు, విష్ణు, శంశోద్దిన్, శివ, అజయ్, అల్లాఉద్దిన్, రాజు, వికాస్, శ్రావణ్, ఆనంద్, రమ్య, వాణి, మాలతి తదితరులు పాల్గొన్నారు.

## సాయం కోసం ఎదురుచూస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగి



నర్సంపేట, మే 6, ప్రభాతవార్త
విధి నిర్వాహణలో గాయపడి ఇబ్బంది పడుతున్న గ్రామపంచాయతీ సిబ్బందిలో ఒకరైనా మాతంగి ప్రభాకర్ ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నాడు. మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో తల వెనుక భాగంలో గాయమైంది. మొదటగా చికిత్స కోసం నర్సంపేట ఆసుపత్రికి పోగా అక్కడ అన్ని రకాల పరీక్షలు చేసి ఆపరేషన్ చేయాల్సి ఉందని వైద్యులు చెప్పడంతో ఆపరేషన్ స్థోమత లేకపోవడం వల్ల ప్రభాకర్ ఇంటి వద్దనే ఉన్నాడు. ఆపరేషన్ తలకు బలమైన దెబ్బతగలడంతో రక్తం గడ్డం కట్టడం వల్ల ఆపరేషన్ చేయించాల్సి ఉంటుందని ఇందుకు రూపాయలు మూడు లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో డబ్బులు లేక ప్రభాకర్ కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. గ్రామపంచాయతీ సిబ్బంది అయినందున స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రభాకర్‌ను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతూ అనారోగ్య భారిన పడిన ప్రభాకర్‌ను ఆదుకోవాలని బిజెపి నాయకుడు మంద కార్తిక్‌గౌడ్ కోరారు. గ్రామస్తులతో ఇతరుల నుంచి సాయం అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# సంస్కృతి సాంప్రదాయాలను మంటగలుపుతున్న చికెన్ వ్యాపారులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** వ్యాపారమే లక్ష్యంగా లాభాలే యంగా దైవత్వాన్ని దేవాలయాల సంస్కృతి సాంప్రదాయాలను మంటగలుపుతూ చికెన్ వ్యాపారులు వ్యవహరిస్తున్నారు. మండలంలోని పసర గ్రామంలో రామాలయానికి అత్యంత సమీపంలో చికెన్ విక్రయాలను నిరాటంకంగా కొనసాగిస్తూ, లాభాలే లక్ష్యంగా వ్యాపారమే పరమావధిగా ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ సాంస్కృతి సాంప్రదాయాలను మంటగలుపుతూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై గతంలో ఎంతోమంది మేధావులు, గ్రామ పెద్దలు, అధికారులు చెప్పిన నోటీసులు పంపిన ఫలితం లేకపోయింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించడం తప్ప మరో మార్గం లేదని గ్రామ పెద్దలు కొందరు తెలుపుతున్నారు. ఈ విషయంగా కొందరు ఇప్పటికే షాపులు కదుపుతున్నారు. రహదారి పుట్పాత్ మీద ఉన్న చికెన్ షాపులను వెనకకు జరిపేందుకు ప్రస్తుత పంచాయతీ అధికారులకు, సర్పంచ్‌కి నాలుగు సంవత్సరాల పైబడి సమయం పట్టింది. అది కూడా వరస పెట్టి పలుమార్లు వార్త కథనాలు రాయడంతో అధికార యంత్రాంగం ఆ పనిని అది కూడా అసంపూర్తిగానే కానిచ్చింది. పేపరు ధర కాన్న 40 నుండి మొదలుకొని రూ.60 కిలో ఒక్కంటికి అధికంగా విక్రయిస్తున్న వినియోగదారులలో చలనం లేకపోవడం మరి విచారకరం. ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకోకపోవడం పలు అనుమానాలు తావిస్తోంది. నిర్ణయిత ధరల కన్నా అధిక ధరలకు విక్రయిస్తే పంచాయతీ అధికారులు కూడా చర్యలు చేపట్టవచ్చుని, తెలిసినా కూడా ఎందుకు స్పందించడం లేదు అర్థం కావడంలేదని ప్రజలు అంటునానరు. మండలంలో అతిపెద్ద గ్రామం పసర ఇతర పెద్ద గ్రామాలతో పోలిస్తే అత్యధిక జనాభాతో పాటు అధిక వ్యాపార రంగంగా కూడా ఎంతో అభివృద్ధి చెందింది. భక్తి పరంగా కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రతిరోజు రామాలయానికి, హనుమాన్ టెంపుల్‌కి శని గ్రహ పూజ కోసం, నవ గ్రహాల కోసం, రాముని



ఆశీస్సుల కోసం నిరంతరం రామాలయంకు వెళుతూ వస్తూ ఉంటారు. ఆలయానికి సుమారు 150 మీటర్ల వరకు ఎలాంటి మాంసం విక్రయ దుకాణాలు ఉండకూడదని నిబంధనలు ఉన్నప్పటికి వాటిని పాటించకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ వ్యవహరిస్తున్నారు. మాంసం విక్రయాలను సంబంధించి గ్రా పొలిమేరలు ఒక షెడ్డును నిర్మించి ఆ షెడ్డులోనే మాంసం చికెన్ వ్యాపారులందరూ ప్రజలకు విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని, దీనివల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవ, వ్యర్థ పదార్థాల దుర్వాసన కూడా గ్రామప్రజలకు ఉండదని గ్రామ పెద్దలు పలువురు ప్రజాప్రతినిధులు సూచిస్తున్నారు. ఇప్పటికి ఓ మాదిరిగా ఉండే పట్టణాల్లో ప్రభుత్వం మాంసం చికెన్ విక్రయాలను ప్రత్యేక కేంద్రాల ద్వారా విక్రయిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తోంది. రహదారులపై కొనసాగుతున్న దుకానాలను తరలించడం చేతకాక పోయిన ధరలను అదుపులో ఉంచడం చేతకాకపోయినా కనీసం గ్రామానికి దూరంగా విక్రయించే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నిరుద్యోగ జంగ్ సైరన్ సభను విజయవంతం చేయాలి

**మంగపేట మే6, ప్రభాతవార్త**

మే 8వ తేదిన సరూర్‌నగర్‌లో జరగబోయే విద్యార్థి, నిరుద్యోగ నిరసభను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్ పిలుపునిచ్చారు. మంగపేట మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం శనివారం మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పూజారి సురేందర్ మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యార్థి, నిరుద్యోగ సభకు ముఖ్య అతిధిగా కాంగ్రేస్ పార్టీ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ హాజరవుతున్నారని మంగపేట మండలం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్ళి సభను విజయవంతం చేయాలని ఆయన కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను కోరారు. నిరుద్యోగులకు ఇంటింటికీ ఉద్యోగం ఇస్తామని చెప్పి నిరుద్యోగ భృతి



ఇస్తామని తెలిపి, కేజీటూ పీజీ ఉచిత నిర్బంధ విధ్య అమలు చేస్తామని నమ్మబలికి తెలంగాణా విద్యార్థులకు, నిరుద్యోగులకు బిఆర్ఎస్ పార్టీ తీరని అన్యాయం చేసిందని ఆయన అన్నారు. పేద విద్యార్థులకు కూడా ఉన్నత చదువులు చదవడానికి కాంగ్రేస్ ప్రభుత్వం ఫీజురీఎంబర్స్‌మెంట్ పథకాన్ని చేపట్టిందని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ కూడా ఇవ్వకుండా వారి భవిష్యత్‌ను నాశనం చేశారని ఆయన అన్నారు. అందుకే తెలంగాణా రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై తన గళం వినిపించడానికి ప్రభుత్వాన్ని ప్రభుత్వానిన ప్రశ్నించడానికి మే8 సోమవారం రోజున హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే విద్యార్థి నిరుద్యోగ సభకు ప్రియాంక గాంధీ హాజరవుతున్నారని ఆమెకు మద్దతుగా మంగపేట మడంలం నుండి సుమారు 8వందల మంది హాజరవుతారని నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ కిసాన్ సెల్ జిల్లా పధాన కార్యదర్శి వల్లెపల్లి శివప్రసాద్, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రావణ్‌కుమార్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్, కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య, ఎస్టీ సెల మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇదయతుల్లా, గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు పూజారి సమ్మయ్య, తూడి భగవాన్‌రెడ్డి, అయ్యోరి యానయ్య, బండ జగన్‌మోహన్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

# సామాజిక వైద్యశాలను తనిఖీ చేసిన పీవో

**టిహబ్ డయాగ్నోస్టిక్ సెంటర్ పరిశీలన**

**24 గంటల గైనకాలజీ సేవలు అందించాలి**

**రాత్రి వేళలల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**ఏటూర్‌నాగారం, మే 06, ప్రభాతవార్త:** స్థానిక సామాజిక వైద్యశాలను శనివారం ఐటిడిఏ పీవో అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా త్వరలో ప్రారంభించనున్న టిహబ్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను పరిశీలించారు. డయాగ్నోస్టిక్ సెంటర్ పరిసరాలు మరియు హెచ్‌ఆర్ సిబ్బందిని నియమించడం, డయాగ్నోస్టిక్ సెంటర్ పరికరాల మంజూరుపై వైద్యశాల సూపరిండెంట్ సురేష్ కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. గైనకాలజిస్ట్, అనస్తాసియా వైద్యులు అందుబాటులో ఉన్నారా అని సూపరిండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎంసిహెచ్ భవనంలో డయాలసిస్ సేవలు, రోగులకు అందిస్తున్న చికిత్స పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గైనకాలజి వార్డులను, పోస్టు ఆపరేషన్ వార్డులు మరియు సాధారణ వార్డులు తనిఖీ చేసి డెంగ్యూ, మలేరియా జ్వరాలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ వైద్యం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీవో మాట్లాడుతూ గైనకాలజి వైద్యులు మరియు అనస్తాసియా వైద్యులు



అందుబాటులో ఉండాలని, రాత్రి వేళల్లో తగినంత వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూపరిండెంట్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# ములుగు వార్త

## వైభోపేతంగా రెండవ రోజు బొడ్రాయి మహోత్సవం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** అత్యంత వైభవోపేతంగా రెండవ రోజు పసర పంచాయతీ రాంపూర్ గ్రామ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన వేద పారాయణం, గణపతి పూజ, వర్ష పూజ, మూల మంత్ర, గ్రామోత్సవ బలిహరణ కార్యక్రమాలను పదిమంది రుత్వికులు వేద మంత్రోచ్చారణల మధ్య నబూతో న భవిష్యత్తు అన్నట్లుగా నిర్వహించారు. అనంతరం సుమారు 369 మంది జంట దంపతులతో లక్ష్మీదేవి పూజలను, పుష్పల ఆవాస పూజలను, హోమాలను నిర్వహించారు. అనంతరం డీజే సౌండ్ల మధ్య కోలాట నృత్యాల మధ్య శ్రీదేవి భూదేవి బొడ్రాయి రాంపూర్ గ్రామ శోభయాత్రను విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం అనురాధ నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తంన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వేద పండితులు తెలిపారు. గణపతి పూజతో మొదలై ప్రాతః రేపాసనం స్థాపిత దేవత పూజలు, వాస్తు పూజలు చేస్తూ, మంగళ వాయిద్యాలతో నాభి శిల బొడ్రాయి, శ్రీదేవి భూదేవి యంత్రముల పెడుతూ విగ్రహ ప్రతిష్టాపనలు చేసి పులగం వండి కుంభం పోయడం జరుగుతుందని అన్నారు. బొడ్రాయి ప్రతిష్టాపన అనంతరం గ్రామానికి చెందిన బ్రహ్మణులు ముత్యాలమ్మ అమ్మవారికి అభిషేకం, వస్త్రా అలంకరణలతో నైవేద్యం బోనం నివేదిస్తారని అన్నారు. బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో అతి ముఖ్యమైన ఘట్టం మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 6 గంటల వరకు అష్టదిగ్బంధనం కార్యక్రమం ఉంటుందని, గ్రామస్తులు ఎవరు బయటకు వెళ్లకుండా, బయట వారెవరు లోపలికి రాకుండా దారులు నిలిపివేసి దిగ్బంధనం చేయడం జరుగుతుందని, దీనిని ఎంతో నియమ నిష్టలతో పాటించాలని అన్నారు. ఈ సమయంలోనే రాంపూర్ గ్రామ పొలిమేరల చుట్టూ బలి చల్లడం జరుగుతుందని అన్నారు. సాయంత్రం వేళ గ్రామస్తులందరూ ప్రతి ఇంటి నుండి ముత్యాలమ్మ అమ్మవారికి బోనములు సమర్పించాలని బొడ్రాయి దగ్గర మంగళ హారతి ఇచ్చి తీర్థప్రసాదాలను స్వీకరించాలని, సోమవారం గ్రామస్తులు కుటుంబీకులతో సహా బంధుమిత్ర సపరివారంగా వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించడంతో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం సంపూర్ణం అవుతుందని తెలిపారు.

## హెచ్‌వైడి పబ్లిక్ పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు



**ఏటూర్‌నాగారం, మే 06, ప్రభాతవార్త:** స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో డి డబ్ల్యూ డిడి పోచం ఆధ్వర్యంలో హైదరాబాదు పబ్లిక్ స్కూల్ నందు 1వ తరగతిలో ప్రవేశాలకు పీవో అంకిత్ ఆధ్వర్యంలో ములుగు, భూపాలపల్లి జిల్లాల విద్యార్థులనక్కీ డ్రా నిర్వహించి ఎంపిక చేశారు. ములుగు జిల్లా నుంచి బాలికల విభాగం నుంచి 15 దరఖాస్తులు రాగా, ముగ్గురు బాలికలను ఎంపిక చే యడం జరిగిందని, బాలుర విభాగంలో 13దరఖాస్తులు రాగా, ముగ్గురు బాలురను ఎంపిక చేయడం జరిగింది. భూపాలపల్లి జిల్లా నుంచ బాలుర విభాగం నుంచి 4 దరఖాస్తులు రాగా, ఇద్దరిని , బాలికల విభాగంలో నాలుగు దరఖాస్తులు రాగా, ఇద్దరిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ దేశీరామ్, ఏసిఎంఓ కోడి రవీంధర్, గెస్టడ్ అధ్యాపకులు విఘ్నేశ్వరరావు, కల్తి శ్రీనివాస్, వాగ్య విద్యార్థినీ, పాల్గొన్నారు.

# మినీ మహానాడుకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలి

## ములుగు లీలా గార్డెన్‌లో 9న మినీ మహానాడు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాక

## టిడిపి రాష్ట్ర పరిశీలకులు అజ్మీర రాజు నాయక్



**ములుగు, మే 6, ప్రభాతవార్త :**
తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 9 ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో నిర్వహించే మినీ మహానాడుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు అజ్మీర రాజు నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో శనివారం టిడిపి అసెంబ్లీ నియోజక వర్గాల ఇంచార్జీలతో కొండపల్లి రాంచందర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రాజు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమంతో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారని వివరించారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి క్యాడర్‌ను ఆయన ఏకం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. మినీ మహానాడు కార్యక్రమం విజయవంతానికి ఆయా నియోజకవర్గ ఇంచార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ఇంచార్జీ ఏర్ల వెంకన్న, మహబూబాబాద్ ఇంచార్జీ భూక్య సునీత మంగీలాల్, నర్సంపేట ఇంచార్జీ అడప నర్సింగ రావు, డోర్నకల్ ఇంచార్జీ దారావత్ వెంకటేశ్ నాయక్, ఇల్లందు ఇంచార్జీ ముద్రగడ వంశీ, పినపాక ఇంచార్జీ మాధవీలత, భద్రాచలం ఇంచార్జీ ఈసం శశిధర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేష్, ములుగు జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు సలీం, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా విజ్ఞానోత్సవం-2023




**ఎడ్యుకేషన్ కేయూ, మే6 ప్రభాతవార్త :**
హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విజ్ఞానోత్సవం-2023 వార్షికోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్, ప్రకృతి కళాకారుడు డాక్టర్ జయరాజ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, మైమ్ కళాకారుడు బలగం సినిమా నటుడు మధుసూదన్, డాక్టర్ హనుమంతు, డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వీసీ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదవాలని, కష్టపడి చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి అవకాశం ఉంటుందని, చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు. కళాశాలను రెండవ క్యాంపస్‌గా అభివృద్ధి చేయుటకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఈనెల 25, 26, 27తేదీలలో కేయూ నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ గుర్తింపుకోసం కమిటీ రానుందని, నాక్ పని అయిపోయిన తరువాత కళాశాలలో సెమినార్‌హాల్, ఆడిటోరియం నిర్మాణానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తానని, రానున్న రోజుల్లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఒక విద్యాలయంగా అవతరించే అవకాశం ఉందని, విద్యార్థులు తమ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని చదువుకోవాలని సూచించారు. డాక్టర్ జయరాజ్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిని ప్రకృతిని, తల్లిదండ్రులను సమాజాన్ని ప్రేమించాలని ఆయన సూచించారు. నాగపురి రమేష్ మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పేరు తెలియని విద్యార్థి ఉండరని ఈ పేరు ఊరు ఈమట్టికి ఉన్న గొప్పతనం మనలో చైతన్యాన్ని తీసుకరావడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి తమ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు పోవాలని, ఉత్తమ మైమ్ కలను ఈ సందర్భంగా ప్రదర్శించి ఆయన విద్యార్థులను ఉత్తేజ పరిచారు ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి వార్షిక నివేదికను ప్రవేశపెట్టి కళాశాలలో విద్యార్థులకు విద్య, క్రీడలు, ఎన్ఎస్ఎస్ ఇతర సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు, పరీక్షల నిర్వహణ, అనేక అంశాలపై సదస్సుల నిర్మాణ వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపకులపతి సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనుమంతు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర టిఎన్‌జీవో నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**వరంగల్ ప్రభాతవార్త మే 06:**
తెలంగాణ రాష్ట్ర టిఎన్‌జీవో కేంద్ర సంఘం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన మామిళ్ల రాజేందర్, మారం జగదీశ్వర్‌లను శనివారం వరంగల్ జిల్లా టిఎన్‌జీవోస్ అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్, కార్యదర్శి గాజె వేణుగోపాల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టిఎన్‌జీవో భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై టిఎన్‌జీవోస్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్క ఉద్యోగి సహాయ సహకారాలు ఉండాలని అప్పుడే సంఘం బలోపేతం అవుతుందని అన్నారు. ఈ సంధర్బంగా ఉద్యోగులు నూతన కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యాక్షులు వేముల వెంకటేశ్వర్లు, ధుర్గారావు, చందర్ రావు, సిటీ కార్యదర్శి మధు చంద్ర, జిల్లా నాయకులు నాగేశ్వర్ రావు, గంగాధర్, గణేశ్, ముదళీ యాదవ్, శ్రీనివాస్, భరత్, సుక్రుమియా తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని అభివృద్ధిపనులను తనిఖీచేసిన అదనపు కలెక్టర్

**జనగామ టౌన్, మే6 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రకృతివనాలు, నర్సరీలు డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాలు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు సేద తీరేందుకు మెయింటనెన్స్ చేయాలన్నారు. క్రీడాప్రాంగణాలను, వైకుంఠధామాలు, రోడ్లపరిశుభ్రత, పరిరక్షణకోసం ప్రత్యేకంగా సిబ్బంది పనిచేయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల పనులను వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్లు, సిబ్బందిని ఆయన ఆదేశించారు. అనంతరం జనగామ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగర పరిధిలోని ల్యాండ్‌పుల్లింగ్ అంశంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో రికార్డు గదిని పరిశీలించి ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ జె.రజిత, జనగామ తహసీల్దార్ రవీందర్, డీఇ చంద్రమౌళి, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.





# తొమ్మిదేండ్లలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపాం



## పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
తొమ్మిదేండ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపాడని ప్రభుత్వ చీఫ్, పశ్చిమన శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ కొన్ని పనికి మాలిన రాజకీయ పార్టీలు నాయకులకు ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలు దేవుళ్ల గుర్తుకు వస్తారు.. తమ ఉనికి చాటుకోవడానికి కనీసం కార్పొరేటర్‌గా గెలవని నాయకులు సీఎం కేసిఆర్‌పై అనుచిత వాఖ్యలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ బిజెపి అధికారంలో ఉన్నప్పుడు ఎంత అభివృద్ధి చేశారు. 40 ఏండ్ల నుండి గుడిసెలు వేసుకొని, అధికారులు ఎప్పుడు వస్తారో అని బికు బిక్కుమంటూ ఉంటున్న వారికి ఎప్పుడైనా పట్టించుకున్నారా? సీఎం కేసిఆర్ జీవో 58, 59 ద్వారా గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలను ఇచ్చిన మహనీయుడు కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలిత రాష్ట్రాలల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా?. 2009లో కాళోజి కళా కళాక్షేత్రం కోసం 300 గజాల భూమి అడిగితే ఇవ్వని పరిస్థితి. సీఎం కేసిఆర్ 3వేల గజాల భూమిలో భవనాన్ని నిరిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు ఇంత అభివృద్ధి జరుగుతుంటే కండ్లు ఉన్న కబోదులుగా ఉంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వరంగల్‌కు పర్యాటకునిగా వచ్చి వెల్లడి తప్ప ఒక్క రూపాయి కేటాయించలేదు. చట్టాలపై నమ్మకం ఉంటే విభజన చట్టంలో పొందుపరిచిన కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం, ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీని తీసుకురావాలన్నారు. వరంగల్‌కు ఐటి కంపెనీలు, తరలివస్తున్నాయి. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి కేసిఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు రుణవిమోచన కమీషనర్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కూడా చైర్మన్ సంగంరెడ్డి, సుదర్‌రాజ్‌యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్ధన్‌గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టంపై సర్వే నిర్వహించాలి..

## కోతలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## సిఎం కేసిఆర్‌కు విజ్ఞప్తి చేసిన శ్రీధర్‌బాబు



**కాటారం, మే 6, ప్రభాతవార్త**
నియోజకవర్గంలో గాలి దుమారం, అకాల వర్షంతో పంటలకు జరిగిన నష్టంపై పూర్తి స్థాయిలో సర్వే చేసి రైతులను ఆదుకోవాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ఈదురుగాలుల, అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. నష్టాన్ని గుర్తించి వెంటనే సర్వే చేపించి నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం అందేవిధంగా చర్యలు చేపట్టాలని సిఎం కేసిఆర్‌ను శ్రీధర్‌బాబు కోరారు. అదేవిధంగా అకాల వర్షాల మూలంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఓవైపు చెబుతున్న కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లర్స్ కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నట్లు దృష్టికి తీసుకువచ్చారు. ఎలాంటి కటింగ్ లేకుండా రైస్ మిల్లర్‌ల ద్వారా ధాన్యం కొనుగోల్లు జరిపించాలని సిఎంను శ్రీధర్‌బాబు కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హర్‌రావు, పలిమెల మండలాల్లో వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని, చాలా చోట్ల వరి, ఇతర పంటలు పాక్షికంగా దెబ్బతిన్నాయని వివరించారు. గత సంవత్సరంలో కూడా భారీగా కురిసిన వర్షాలకు కాళేశ్వరం బ్యాక్ వాటర్ వలన కలిగిన పంట నష్టంపై రెండు, మూడు సార్లు వ్యవసాయాధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు తెలిపిన కానీ ఇప్పటి వరకు రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందలేదన్నారు. ఈవిషయాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రిని కోరారు.




## కర్ణాటక ఎన్నికల్లో బిజెపికి ఎమ్మార్పీఎస్ మద్దతు

### బిజెపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు



**వరంగల్ ప్రభాతవార్త మే06:**
కర్ణాటక ఎన్నికల్లో బిజెపికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మద్దతు ఇవ్వడం హర్షించ దగ్గ విషయమని బిజెపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు అన్నారు. శనివారం నగరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ ఆశలు ఆశయాలు ప్రణాలికలు నెరవేరుతున్న తరుణంలో మేధావులు అని చెప్పుకునే కొంతమందికి ఇబ్బందిగానే ఉంటుందని అన్నారు. మాదిగల విషయంలో గత నాలుగు రోజులుగా మాదిగ దండోర కర్ణాటక కమిటి కర్ణాటక రాజ్య కమిటి ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల అంశంపై చర్చించారు. ప్రధానంగా రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ మధ్యనే రాజకీయ పోటీ ఉంటుందని ఈ క్రమంలో మాదిగలు ఎవరికి మద్దతు ఇస్తారో చర్చాగోష్టి నిర్వహించగా వందలో తొంభై ఎనిమిది మంది బిజెపిని చూపించారని తెలిపారు. అందుకే బిజెపికి మద్దతు ఇవ్వనున్నట్లు మాదిగ దండోర కర్ణాటక కమిటి కర్ణాటక రాజ్య కమిటి ప్రకటించిందని అన్నారు. ఇది జీర్ణించుకోలేని కొందరు దళిత మేధావులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచాం చేస్తున్నారని అలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని బిజెపి ఎప్పటికీ ఒకే మాటమీద ఉంటుందని అన్నారు.

## ఎమ్మెల్యే ఆరూరికి కృతజ్ఞతలు తెలిపిన రజక సంఘం నాయకులు

### ఆధర్శ రజక సహాకార సంఘం గౌరవ అధ్యక్షులు ఎలక రాజు సదానందం



**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 06:**
రజకుల శారీరక శ్రమను గుర్తించి వారికి ఆర్ధికంగా తోడ్పాటును అందించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మాడ్రన్ ధోభీగాట్ 66వ డివిజన్‌లో కెటాయించడం మండల డివిజన్ రజకులు హర్శం వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా ఆదర్శ రజక సహాకార సంఘం గౌరవ అధ్యక్షులు ఎలకరాజు సదానందం మాట్లాడుతూ మాడ్రన్ ధోభీగాట్‌ను మండలానికి కెటాయించి నందుకు ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రజకులు అన్నిరంగాల్లో పరిపొష్టి చెందాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం రజక గౌరవ భవణాలు కమ్యూనిటీ హాల్స్, 250 యూనిట్స్ వరకు ఉచిత విధ్యుత్ సౌకర్యాలు కల్పించినందుకు అనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం సమారు రెండు కోట్ల రూపాయలతో తలపెట్టిన మాడ్రన్ ధోభీగాట్‌ను మండలానికి కెటాయించి వరంగల్ పర్యటనలో బాగంగా రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించి మాట నిలబెట్టుకున్నారని అన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### గుజ్జా శ్యాంసుందర్ రావు, ఎంపిటిసి యశోధ రాజేశ్వర్ రావు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 06:**
మండల కేంద్రంలోని గోపాల్‌పూర్ మాక్స్ సెంటర్ ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గుజ్జా శ్యాం సుందర్ రావు, ఎంపిటిసి యశోధ రాజేశ్వర్ రావులు సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల ది గోపాల్‌పూర్ రైతు సేవా పరస్పర సహాకార సంఘంలోనే క్రయ విక్రయాలు చేయాలని అన్నారు. అప్పుడే సంఘం అన్నివిధాలుగా అభివృద్ధి చుందుతుందని దీనికి అందరూ సహాక రించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మనోహర్, ఎఇవొటి తిరుపతి, సెంటర్ ఇంచార్జి జి.లక్ష్మినారాయణ, సిఇఒటి నవీణ్ రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నరేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్

### గందె కల్పన నవీన్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీద శంకుస్థాపన చేసిన శుభ సందర్భంగా శనివారం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినూత్న రీతిలో డ్రై ఫ్రైట్స్‌తో కూడిన బొకేను అందించి శాలువాతో సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.

## వరంగల్ జిల్లా మలుపు సొసైటి ఏర్పాటు

### అధ్యక్షులుగా జన్ను కోర్నేలు




**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ మహానగరంలోని మండి బజార్‌లో గల మలుపు కార్యాలయంలో వరంగల్ జిల్లా మలుపు సొసైటి నూతన కార్యవర్గాన్ని మలుపు సొసైటి రాష్ట్ర ప్రతినిధి మాజీ కార్పొరేటర్ జన్ను అహారోను అధ్యక్షతన శనివారం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో లేట్ క్యాంపు సంస్థ ద్వారా 400 మంది తోళ్ల పరిశ్రమల వృత్తి నైపుణ్యాలపై మద్రాస్ వరంగల్ పట్టణాల్లో వృత్తి శిక్షణను పూర్తి చేశారు. వీరికి ఉపాధి లేక వివిధ పనుల్లో పనిచేస్తున్నారు. వీరిని ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా వారికి ఆర్థిక అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి కృషి చేయుటకు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా జన్ను కోర్నేలు, ఉపాధ్యక్షులుగా జన్ను లక్ష్మణ్, కార్యదర్శిగా దామెర సారయ్య, సహాయ కార్యదర్శిగా పోగుల సృజన్, కోశాదికారిగా దండు చక్రపాణి, కార్యవర్గ సభ్యులుగా జన్ను ఎల్లయ్య, చింత రాజు, సామర్ల కిరణ్, గణపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

### ఫౌండేషన్ సీఈవో భరత్

**వేలేరు ప్రభాతవార్త మే 06:**
నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ శిభిరాన్ని వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించినట్లు షౌండేషన్ సీఈవో భరత్ నిరుద్యోగ యువతకు తమ షౌండేషన్ తరుపున సెల్ఫ్ ఎంప్లాయిమమెంట్ అనే నినాదంతో వివిధ రంగాల్లో రాణించేందుకు ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే వేలేరు గ్రామంలో ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ తో పాటు ఎంప్లాయిమెంట్ కూడా చూపించ డానికి కృషి చేస్తామని తెలిపారు. రెండు వారాలు నడిచే ఉచిత శిక్షణ శిబిరాన్ని గ్రామంలోని యువత సద్వినియోగం చేసుకొవాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు 8886435973 సంప్రదించి తమ సర్పంచ్ ఎండి సద్దాం హుస్సేన్, ఎంపీటీసీ ఇట్టజోయిన సంధ్య, నిర్వహకులు కిరణ్, రాజు, శిక్షణ అధికారి అనిల్, అభ్యర్థులు పాలోన్నారు.



## నేడు జరిగే కార్మిక సమావేశాన్ని జయప్రదం చేయండి

### రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్




**మామునూర్ ప్రభాతవార్త మే 06:**
మేడే ఉత్స వాల్లో భాగంగా నేడు జనగామ జిల్లా కేంద్రంలో జరిగే కార్మిక సమావేశానికి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జమప్రదం చేయాలని బిఎన్అర్‌కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకోండ సంపత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ చికాగోలో చిందిన రక్తం బొట్టు నుండి కార్మికుల త్యాగాల పలితంగా సాధించుకున్న హక్కులను గుర్తు చేసుకుంటూ ఈ మేడే ఉత్స వాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎన్అర్ కెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న పాల్గొని కార్మికులు ఏవిదంగా తమ సమస్యలపై పోరు చేస్తూ ముందుకు నడువాలనే విషయాలపై కార్మికులకు తెలియ పరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజిముద్దిన్, దేవురుప్పల బిక్షపతి, బుగులయ్య, రవి, ప్రశాంత్, పాషా, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాలు పంపిణీ




**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 06:**
వరంగల్ త్రినగరి ట్రాఫిక్ పోలీసులకు వరంగల్ పోలీస్ కమిఫనర్ చేతుల మీదుగా పోలీస్ కమిషనరేట్ కార్వాలయంలో చలువ అద్దాలు పంపిణీ చేసారు. వేసవి మండుటెండలో రోడ్లపై విధులు నిర్వహించే ట్రాఫిక్ సబ్బంది ఆరోగ్యరీత్య తమ వంతు సంహాకారంగా మాజీ షాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి కమీషనరేట్ పరిధిలో పని చేసే ట్రాఫిక్ సిబ్దందికి చలువ కళ్లద్దాలను అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సంధర్బంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో విధులు నిర్వహించే ట్రాఫిక్ సేవలు అభినంద నీయమని ఇదే పద్దతిలో పేవలు అందించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా ట్రాఫిక్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని అశ్రద్ధ వహించ వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఎసిపి మధుసూదన్, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ జి.బాబులాల్, హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ టి.రవికుమార్, ఖాజీపేట ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ఎ.రామకృష్ణ, ట్రాఫిక్ శిక్షణాకేంద్రం ఇన్స్ పెక్టర్ విజయ్ కుమార్, ఎస్సైలు రాజేశ్, నవీన్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్ పాల్గొన్నారు.

## చిన్నారులకు బైబిల్ శిక్షణ పత్రం అందించిన వైస్‌ఎంపిపి ఎజ్రా

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 06:**
మండల కేంద్రంలోని ముస్తఫాపూర్ చర్చిలో చిన్నారులకు బైబిల్ శిక్షణ పత్రాలు వైస్‌ఎంపిపి ఎజ్రా చేతుల మీదుగా అందజేశారు. గత పదిరోజులుగా వికెట్స్ బైబిల్ స్కూల్ శిక్షణ కార్యక్రమం ముగింపు సంధర్బంగా వైస్‌ఎంపిపి ఎజ్రా ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఫౌరుల యొక్క పాత్ర ఏ విధంగా ప్రవర్తించాలో కుటుంబ సభ్యుల పట్ల ఎలా నడుచుకోవాలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కర్యాక్రమంలో మాజీ సర్పంచ్ కడారి సునీత, సంఘ పెద్దలు యువకులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.




# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి

**జఫర్‌గడ్, మే6 ప్రభాతవార్త :** మండలం అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజాప్రతినిదులు కలిసి పనిచేస్తేనే మండలం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. శనివారం ఎంపీపీ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సుదర్శన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇటీవల ఓబులాపురం ఎంపిటీసీ మొగుల గాని చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడికి సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. అనంతరం వివిధ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు శాఖలపై సాదా సీదాగా మండల సభ నిర్వహించారు. వైద్యశాఖపై డాక్టర్‌రాజు మాట్లాడుతుండగా హిమ్మత్‌నగర్ సర్పంచ్ తాటికాయల అశోక్ కలుగచేసుకుని హిమ్మత్‌నగరన, తిమ్మాపూర్ గ్రామాలను కలిపి హెల్త్‌సబ్ సెంటర్ పెట్టాలని కోరారు. మండలకేంద్రంలోని వడ్డే గూడెంలో సబ్‌సెంటర్ ఉండడంవల్ల రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సభ దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు మాట్లాడుతూ అకాలవర్షం వల్ల కళ్లల్లో వడ్లు తడిసి ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియచేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. విద్యుత్ అధికారులు ఎస్సీలకు అందించే విద్యుత్ మీటర్ల సబ్సిడీని ప్రజలకు అవగాహన కల్పించి



వినియోగించుకునేలా చూడాలని తెలియచేశారు. ఉచిత సబ్సిడీ కరెంటును ఎస్సీలు వినియోగించుకోవాలని తెలియ చేశారు. జడ్పీటీసీ ఇల్లెందుల బేబి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో జరుగుతున్న పనుల విషయంలో ప్రజా ప్రతినిదులకు సమాచారం అందించాలని తెలియచేశారు. ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం వల్ల మేము కలిసి పనిచేయడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలియచేశారు. అధికారులు మండల సభకు విధిగా హాజరై సమాచారాన్ని మండల సభకు అందించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, తహసీల్దార్ స్వప్న, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ జంగ్ సైరన్ సభను విజయవంతం చేయాలి



**జనగామ, మే6 ప్రభాతవార్త :** జనగామ నియోజవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిరుద్యోగ సంఘర్షణ సభ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పీసీసీ ప్రనధాన కార్యదర్శి, నిరుద్యోగ సంఘర్షణ సభ జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఈర్ల కొమురయ్య పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై నిరసనగా సరూర్ నగర్ గ్రౌండ్‌లో ఈనెల 8న నిరుద్యోగ జంగ్ సైరన్ సభ నిర్వహించనున్న సందర్భంగా ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ప్రియాంక గాంధీ వస్తున్నారని జనగామలోని యోజకవర్గ ముఖ్య నాయకులు ప్రతీ గ్రామంనుంచి భారీగా యువకులను సమీకరణం చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించలేని విధానం, ఉద్యోగాలు ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వారు చెప్పిన నిరుద్యోగభృతి ఈ ప్రభుత్వం బాకీ ఉందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, సీనియర్‌న ఆయకులు నర్స య్యపంతులు, బడిఎ ఇందిర కిష్టస్వామి, పిన్నింటి నారాయణరెడ్డి, లొక్కుంట్ల ప్రవీణ్, జాఫర్‌షరీఫ్, కట్టకృష్ణ, ఎండి. మజీద్, వేముల మల్లేశ్, సలేంద్ర శ్రీనివాస్, ఎండి.సర్వర్, తోటపల్లి రాజిరెడ్డి, సుల్తాన్ గోవింద్‌రెడ్డి, సౌడ మహేష్, యాసిన్, ఫయాజ్, అజామ్, మేకల సమనమయ్య, మధు, నర్సింహులు, సిద్దులు, నాగరాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, ఎను, మధు, వెంకటేష్, కృష్ణగౌడ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త అంతిమయాత్రలో డప్పుతో దరువేసిన ఎమ్మెల్యే



**రఘునాథపల్లి, మే6 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఏది చేసినా సంచలనమే.. కార్యకర్తలను కాపాడుకోవడంలో పార్టీని రక్షించడంలో ఎమ్మెల్యే రాజయ్య తరువాతే ఎవరైనా అని పార్టీ నాయకులు అనుకుంటున్నారు.. ఇదంతా ఎందుకంటే మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కొయ్యడ శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. ఈ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య గ్రామానికి చేరుకుని తాను ఒక ఎమ్మెల్యే అన్న హోదాను మరిచి కార్యకర్త దహన సంస్కారాల్లో పాల్గొనడమే కాకుండా అక్కడివారిని అడిగి మరీ డప్పు తీసుకుని దరువేసి అందరిని ఆశ్చర్యపరిచారు. అంతకుముందు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. శ్రీనివాస్ మృతిపట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. పరామర్శించిన వారిలో వై.కుమార్‌గౌడ్, వెల్దిసర్పంచ్ కొయ్యడ మల్లేశ్, డైరెక్టర్ యాకస్వామి, మాజీసర్పంచన పెండ్లి మల్లారెడ్డి, జీడికంటి శ్రీనివాస్, గుర్రాల లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణకు మాయావతి మద్దతు ప్రకటించాలి

### -ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్



**స్టేషన్‌ఘన్‌పూర్, మే6 ప్రభాతవార్త :** తెలంగాణ భరోసా సభలో పాల్గొనడానికి వస్తున్న బీఎస్‌పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఎస్సీ వర్గీకరణకు మద్దతును ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్‌చేస్తూ డివిజన్‌కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు చేపట్టిన నిరసన దీక్ష శనివారం ఐదవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా తెలంగాణ భరోసా సభకు హైదరాబాద్‌కు విచ్చేస్తున్న మాయావతి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో గోవిందు నరేష్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లేకపోవడం వల్ల గత ఏడు దశాబ్దాలుగా విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఉమ్మడి రిజర్వేషన్ విధానం ఒక్క కులం ఏకపక్ష దోపిడికి ఉపయోగపడుతుందని తెలిపారు. అందుకే ఎస్సీ వర్గీకరణ జరగాలని, రాజీలేనిపోరాటం చేస్తున్నామన్నారు. ఈ పోరాటం సమ న్యాయానికి, సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఒకవేళ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తే రిజర్వేషన్ల దోపిడికి వత్తాసు పలుకుతున్నట్లు అవుతుందని, సామాజిక న్యాయానికి వ్యతిరేకులుగా చరిత్రలో మిగిలిపోతారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు నలిమేల నాగరాజు, ఈర్లకుమార్, మంద శ్రీనివాస్, సందేన రవీందర్, గోవిందు ఇస్సాకు, మేడ స్వామి, గాదె రామచందర్, గండి భాస్కర్ పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్దలతో బొడ్రాయికి జలాభిషేకం



**రఘునాథపల్లి, మే6 ప్రభాతవార్త :** గ్రామదేవతల పండుగను పురస్కరించుకుని ఐదవ రోజు సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని బొడ్రాయి వద్ద చొల్లేటి వెంకటరమణ శర్మ, పిండిప్రోలు శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా పూజలో ముందుగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్-లావణ్య దంపతులు పాల్గొని బొడ్రాయికి మొక్కులు చెల్లించి జలాభిషేకం చేశారు. పూజ అనంతరం గ్రామంలోని మహిళలు అందరూ భక్తిశ్రద్దలతో బిందెలలో నీళ్లు, కొబ్బరికాయలు తీసుకవచ్చి బొడ్రాయికి జలాభిషేకం చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించడం జరిగింది. అనంతరం పక్కనే ఉన్న గుడి మైసమ్మవద్ద పూజలు చేసిన గ్రామప్రజలు పిల్లపాపలతో పాడిపంటలతో చల్లంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు జడ్పీటీసీ బొల్లం మణికంఠ, ఎంపీటీసీ పేర్నె ఉషారవి, పోరెడ్డి రాఘవరెడ్డి, సిహెచ్.శ్రీహరి, మర్యాల వెంకట్‌రెడ్డి, శత్రాసి రాములు, చీమలపాటి శ్రీనివాస్, కల్పగూరి ప్రభాకర్, దుబ్బాక నాగేష్, వెంకటయ్య, మాజీ సర్పంచ్ చీమలపాటి మల్లాజీ, అన్వేష్, మధు, హరీష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుడి నిజాయితీ..

### -అభినందించిన వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి



**స్టేషన్‌ఘన్‌ఫూర్, మే6 ప్రభాతవార్త :** మండలంలోని తాటికొం గ్రామంలో నిర్వహించిన శ్రీకనకదుర్గా అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం రోజున భక్తురాలు పండుగ లాస్య వేలికున్న బంగారు ఉంగరం గుడివద్ద పడిపోయింది. ఈ విషయాన్ని బాధితురాలు ఆలయ కమిటీకి తెలియచేయడం జరిగింది. ఈమేరకు పారిశుధ్య కార్మికుడైన మారపాక ఏలియా శనివారం గుడివద్ద చెత్తను ఊడుస్తున్న క్రమంలో ఆ బంగారు ఉంగరం ఏలియాకు దొరకకగా ఆలయ కమిటీకి అప్పగించాడు. కమిటీ సభ్యులు వెంటనే వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డిని పిలిపించి ఆయన చేతులమీదుగా బాధతురాలు లాస్యకు అందచేశారు. పారిశుధ్య కార్మికుడు మారపాక ఏలియా నిజాయితీకి మెచ్చిన వైస్‌ఎంపీపీ సుధీర్‌రెడ్డి అతడిని శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, మాజీ సర్పంచ్ సానాది సంధ్యారాణి రాజు, ఆలయ కమిటీ సభ్యులు పండుగ రాజేశ్వర్, బుచ్చయ్య, పర్శరాజు, నారబోయిన శ్రీనివాస్, రామాంజనేయులు,యూత్‌నాయకులు, పాలకుర్తి నాగరాజు, సట్ల భరత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యవలన మాత్రమే విజయం సాధిస్తాం..



**స్టేషన్‌ఘన్‌పూర్, మే6 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్ వద్దగల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ కాళహస్తి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్పార్కిల్ వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, గౌరవ అతిథిగా ఎంపీ పసునూరి దయాకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ విద్యవలనే మనం విజయాలు సాధించగలుగుతామని, అలాంటి విద్యను నిరుపేద విద్యార్థులకు అందించాలనే తలంపుతో సీఎం కేసీఆర్ గురుకులాలను ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో గురుకులాలలో ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థులకు అరొకర సౌకర్యాలు ఉండేవని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిన తరువాత సీఎం అన్ని గురుకులాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికసదుపాయాలు కల్పించార న్నారు. అదేవిధంగా ఈనెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మెస్‌చార్జీలు పెంచుతూ సీఎం సంతకం చేయడం జరిగిందన్నారు. నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీ దయాకర్ మాట్లాడుతూ తానొక చిత్రకారుడినని, హైదరాబాద్ నడిబొడ్డున 125అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సీఎం ఆదేశాల మేరకు తాను చైనా వెళ్లి అక్కడి కళాకారులు చేసిన విగ్రహాలను పరిశీలించడం జరిగిందన్నారు. కానీ మనదేశంలోని సుతార్ అనే కళాకారునిచే అంబేద్కర్ విగ్రహాన్ని తయారు చేయించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి మనసు పెట్టి చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చుని అన్నారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మిర్రర్ అనే నాటకం, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధికార ప్రతినిధి టి.సురేష కుమార్, సీఐ అల్లెరాఘవేందరన, ఎంపీటీసీ సింగపురం దయాకర్, గుర్రం రాజు, పీడీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వేణుమాధవ్, వేదాంత చారి, రజనీకాంత్, జయందర్, హేమాద్రి, తిరుపతి, కవిత, ఉమారాణి, అరుణ్‌కుమార్, తిరుమలేష్, మాధవ్‌స్వామి, కళ్యాణ్ పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## బాధిత కుటుంబానికి దాతల సహకారం



**పాలకుర్తి, మే6 ప్రభాతవార్త :** మండలంలోని విస్నూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కైతోజు సాయి బావిలో ఈతకొడుతు ఫిట్స్‌తో శుక్రవారం మృతిచెందడంతో తల్లిపద్మ దీనస్థితిని చూసి కుటుంబానికి ఆసరగా శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రూ.10వేలు మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రూ.20వేలు, పాలకుర్తి సీఐ రూ.5వేలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రూ.3వేలు, డాక్టర్ చుక్కరామయ్య ఫౌండేషన్ తరుపున రూ.3వేలు అందించి కుటుంబానికి ఆసరాగా నిలిచారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మాటూరి యాకయ్య, సర్పంచ్ ఎన్.యాకయ్య, మాచర్ల పుల్లయ్య, అశోక్‌రెడినడ, రాఘవరావు, సురేష్, భద్రయ్య, చారి, అంజయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు యాకస్వామి, రాజేంద్రచారి, సోమన్న, ఉపేంద్రచారి, పెందోట వెంకటాచారి, గాంధారి సంపత్, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వార కల్యాణం



**చిల్పూర్, మే6 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలం వెంకన్నస్వామి సన్నిధిలో శనివారం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామివారి కళ్యాణంను అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళ్యాణానికి భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో హాజరై కళ్యాణంను తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, వంశీకృష్ణమాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని విజయవాడకు చెందిన విజయసారధి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కీ.శే.తమ్మన రామారావు విజయలక్ష్మీ దంపతుల జ్ఞాపకార్థం నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్యే



**రఘునాథపల్లి, మే6 ప్రభాతవార్త :** మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన సీనియర్ బీఆర్ఎస్ కార్యకర్త కొయ్యడ శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శ్రీనివాస్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు వెల్ది గ్రామసర్పంచ్ కొయ్యడ మల్లేశ్, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఎంపీపీ కుమార్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, జీడికంటి శ్రీనివాస్, గుర్రాల లక్ష్మణ్, ప్రజాప్రతినిదులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## జీపీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులర్‌చేయాలి



**కొడకండ్ల, మే6 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్యదర్శుల నిరాహారదీక్ష శిబిరాన్ని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి వారికి పార్టీ తరుపున సంఘీభావం తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్ మాట్లాడుతూజీపీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, గ్రామీన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మాట నిలుపుకోకపోవడం వారి నియంతృత్వ పాలనకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో మసూరం రవీందర్, మహేందర్‌రెడ్డి, అంజయ్య, భిక్షపతి, ఖలీమ్, శ్రీనివాస్, రమేష్, రాజు, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్యదర్శులను రెగ్యులర్‌చేయాలి



**పాలకుర్తి, మే6 ప్రభాతవార్త :** జీ ఎ ీ కార్యదర్శులను రెగ్యుల రైజ్ చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష రాజా డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జీపీఎస్ చేపట్టి సమ్మె తొమ్మిదవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతుగా రమేష్ రాజా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని, అందరిని పర్మినెంట్ చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ మోసం చేశారన్నారు. గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న జీపీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్, పార్టీ మండల కార్యదర్శి జీడి సోమయ్య, జీపీఎస్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బేలర్‌లో పడి నుజ్జునుజ్జయిన వ్యక్తిచేయి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే6 ప్రభాతవార్త :** గట్టకట్టలు చుట్టే యంత్రం(బేలర్)లోపడి ఓ వ్యక్తి ఎడమచేయి నుజ్జునుజ్జయిన సంఘటన శనివారం కొత్తపల్లి గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామానికిచెందిన గండి వెంకటమల్లు అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో గడ్డికట్టలు చుట్టేందుకు తన బేలర్‌తో వెళ్లాడు. ఈ క్రమంలో బేలర్‌లో గడ్డిని కట్టలు చుట్టుటకు ఉపయోగించే సుతిలిదారం తెగిపోవడంతో వెంకటమల్లు గమనించి దానిని సరిచేసే క్రమంలో ప్రమాదవశాత్తు బేలర్‌పై పడిపోగా తన ఏడమచేయి బేలర్‌లో పడి మోచెయ్యి వరకు నుజ్జునుజ్జయ్యింది. ఇది గమనించిన స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం వరంగల్ ఆస్పత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## అమ్మవారి దేవాలయంలో ప్రత్యేకపూజలు



**కొడకండ్ల, మే6 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి, సిద్ధాంతి బ్రహ్మశ్రీ పాలకుర్తి గౌతమ్ శర్మ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం

భూపాలపల్లి, మే06, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కారల్‌మార్క్స్ కాలనీ 2 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అక్షరభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ మేకల రజితమల్లేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు అక్షరభ్యాసం చేయగా అంగన్‌వాడీ టీచర్ భారతి, ఏఎన్ఎం బానోతు స్వరూప, రమ, ఉమ, భార్గవి, సరిత, శిరీష, సాయి, ఓడెలు, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌పి ఆద్వర్యంలో రెండవ రోజు నిరాహార దీక్ష

భూపాలపల్లి, మే06, ప్రభాతవార్త



దళిత బందులో అవినీతికి పాల్పడిన ఎంఎల్‌ఎల చిట్టాను బహిరంగ పరచాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్‌పి ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరాహార దీక్షలు శనివారం రెండవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న, కో ఆర్డినేటర్ నోముల శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత బందు పథకంలో లబ్ధిదారుల నుంచి 2 నుంచి 3 లక్షలను తీసుకున్న ఎంఎల్‌ఎల చిట్టాను సీఎం కేసిఆర్ తెలంగాణ ప్రజల ముందు బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అవినీతిలేని పాలనను అందిస్తామని, కన్న కొడుకు తప్పు చేసినా సహించేది లేదని మాట్లాడిన సీఎం కేసిఆర్ బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు దళితుల దగ్గరి నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో బట్టు విజయ్‌కుమార్, నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి, అంతడుపుల సురేష్, దోర్నాల రాజేందర్, వైనాల శోభన్‌బాబు, మంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు

భూపాలపల్లి, మే06, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి యన్ రాంచందర్, జాయింట్ కలెక్టర్ కూరాకుల స్వర్ణలత, ఎస్పీ సురేందర్‌రెడ్డి, అడిషినల్ పీపీ శివరాజు, పోలీస్ శాఖ, ఆర్‌అండ్‌బి , ఎక్సైజ్ అధికారులతో పాటు పోలీస్ శాఖకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సులో అనేక చట్టాల గురించి వివరించారు.




# కార్మికుల పక్షాన ప్రభుత్వం అండగా ఉంటుంది

భూపాలపల్లి, మే06, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కృష్ణకాలనీ సింగరేణి మినీ పంక్షన్ హాల్‌లో శనివారం జిల్లా కార్మిక శాఖ ఆద్వర్యంలో జిల్లా స్థాయి ఆత్మీయ సంబరాల కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఎంఎల్‌ఎ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ జిల్లా కార్మికుల సంక్షేమం కోసం జిల్లా కేంద్రంలో ఎకరం స్థలంను కేటాయించటం జరిగిందని, భవన నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయటం జరిగిందని అన్నారు. త్వరలోనే భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. అన్ని రంగాల్లో వివిధ స్థాయిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఆరోగ్య కార్డులను మంజూరు చేయటం జరుగుతుందని, ఈ అవకాశంను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూపాలపల్లి జిల్లాలోని పలు విభాగాల్లో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులకు అందుబాటులో ఉంటామని, వారి సంక్షేమం కోసం పనిచేస్తామని వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో త్వరలో రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం నిర్మాణ అనుమతులు రావటం జరిగిందని, ఇటివల ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 2 లక్షల చెక్‌లను కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా శ్రమ శక్తి అవార్డులను అందు కున్న మిరుపాల నర్సింగ రావు, రమేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్ పానుగంటి హారిక, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు బడితెల సమ్మయ్య, మిరిపాల నర్సింగరావు, సీపీఐ, ఏఐటియుసి నాయకులు మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్, సీఎస్‌పి జిల్లా ఇంచార్జీ బేతోజు హరిక్రిష్ణకుమార్, మాదురి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని రాష్ట్ర ప్రభుత్వం

**- అభివృద్ధికి నిధులు ఇస్తున్నాం అనడం సిగ్గు చేటు**

**- బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి నిధులు ఇస్తున్నాం అని చెప్పడం సిగ్గుచేటని నిన్నటి కేటిఆర్ మీటింగ్‌లో వసలేదని మంత్రి మాట్లాడుతుంటే ప్రజలు లేచి వెళ్లిపోయారని వరంగల్ మహానగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులకై చర్చకు రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేసిఆర్, స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ సిద్దమా అని బిజెపి హనుమకొండ జిల్లాఅ ధ్యక్షురాలు రావు పద్మ సవాల్ విసిరారు. ఈ రోజు హన్మకొండ హంటర్‌రోడ్డులోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి కేటిఆర్ వచ్చిన ప్రతిసారి ప్రతిపక్ష పార్టీలను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. హైదరాబాద్‌లోనే ఐటి అభివృద్ధి చేయలేని వాళ్ల వరంగల్‌లో చేస్తారటా? హనుమకొండ ఒక మాఫియా నగరంగా మారింది... ఎక్కడికి వెళ్లి ప్రజలు బాదచెప్పున్నారన్నారు. కేసిఆర్ సంవత్సరానికి 300ల కోట్లు ఇస్తామన్నారు ఏం చేశారన్నారు. కేసిఆర్ మాటలు ప్రజలు నమ్మడం లేదని ఇప్పుడు కేటీఆర్ వచ్చాడన్నారు. వంద ఫీట్ల రోడ్డు పనులు పూర్తికాక అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అది పక్కన పెట్టి స్మశానవాటికలు ఏర్పాటు చేశారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, కార్యాలయ కార్యదర్శి చల్లా జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, మే06, ప్రభాతవార్త



సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బీఎంఎస్ బొగ్గు గనుల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బిఎంఎస్ ఆద్వర్యంలో సింగరేణి డైరెక్టర్ పర్సనల్ బలరాంనాయక్‌కు సింగరేణి భవన్‌లో వినతి పత్రం అందజేశారు. సింగరేణి డైరెక్టర్‌ను బిఎంఎస్ ప్రతినిధులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, మంద రమాకాంత్, ఎస్ పవన్‌కుమార్ వినతి పత్రం సమర్పించగా సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ మాజీ కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీపీఆర్‌ఎంఎస్ కార్డులను ప్రవేశపెట్టిన ఆసుపత్రులలో చేరుతున్న మాజీ ఉద్యోగులకు వైద్య చార్జీలను వసూలు చేయరాదని, మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. రిటైర్డ్ కార్మికులు ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నందున వారి నెలవారి కోటా కింద టాబ్లెట్‌లు, మందులు గతంలో వారు పని చేసిన ప్రదేశాలకు వచ్చి తీసుకోవల్సిన పరిస్థితి ఉందని, చాలా దూరం ప్రయాణించి నెలవారీ మందులను రెఫరల్ ఆసుపత్రులలో అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఆర్‌ఎంఎస్ కార్డులు కలిగిన వారందరికి రిఫరల్ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు కల్పించాలని, రిఫరల్ ఆసుపత్రులలో ఖర్చు చేసిన బిల్లుల వాపస్ కోసం ఆరు నెలల కాల వ్యవది కంటే అసాధారణ జాప్యం జరుగుతుందని, బిల్లులకు సత్వర పరిష్కారంకు సంబందిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో ఆయిల్‌ఫామ్ తోటలు సాగుచేయాలి

### -జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, మే6, ప్రభాతవార్త



ఆయిల్‌ఫామ్ తోటల సాగుకు ప్రణాళిక అవసరం అని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశమందిరంలో ఆయిల్‌ఫామ్ సాగు విస్తరణపై సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయిల్‌ఫామ్ సాగులో నిర్దేశించిన లక్ష్యాలను అదిగమించేందుకు ప్రణాళిక అవసరం అన్నారు. 4.37 లక్షల ఎకరాలలో వ్యవసాయ సేద్యం కొరకు 1.78లక్షల కెమికల్స్ వినియోగిస్తున్నట్లు అంచనా ఉందని, తగ్గించేందుకు అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రైతులకు సరఫరా చేసే యూరియా, ఫెస్టిలైజర్స్ జిల్లాలోని కేసముద్రం, దోర్నకల్‌లలో సరఫరా కొరకు ప్రతిపాదనలు పంపించేందుకు కృషిచేయాలన్నారు. జిల్లాలో ఆగ్రోస్ నుండి 38షాప్‌లు ఉన్నాయని, ప్రతి మండలంలో 2 లేదా 3షాప్‌లు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మిర్చిపంట పెంచేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. రైతులు మిర్చిలో కొత్తవంగడాలు చేపట్టే విధంగా సాంకేతికంగా శాస్త్రవేత్తలతో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, ఏడి లక్ష్మినారాయణ, శోభన్‌బాబు, శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడితో ప్రైవేట్ లెక్చరర్ మృతి

మహబూబాబాద్, మే6, ప్రభాతవార్త



మానసిక ఒత్తిడితో ప్రైవేట్ లెక్చరర్ కె.జనార్ధన్(47)మృతిచెందిన సంఘటన శనివారం జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జిల్లాకేంద్రంలోని శిఖార్‌ఖానగడ్డ ప్రాంతానికి చెందిన కె.జనార్ధన్ వికాస్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా తాను గత 20 సంవత్సరాల నుండి అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొన్నాడు. ఉద్యోగం రాకపోవడం, ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్‌లను రెగ్యులర్ చేస్తానని ప్రకటించడంతో అప్పటి నుండి ఉద్యోగం వస్తదో రాదో అనే మనోవేదనతో నిత్యం రాత్రి 12గంటల వరకు చదువుతూ ఒత్తిడి పెంచుకున్నాడని తద్వారా శనివారం ఉదయం గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మరణించాడు. నిరంతరం ఉద్యోగమే తన ఆశయంగా బ్రతికిన అతను చివరికి లక్ష్యం చేరుకోకుండానే నిష్క్రమించాడని స్థానికులు విలపిస్తూ తెలిపారు. విషయం తెలుసుకున్న తోటి లెక్చరర్‌లు, వివిధ కళాశాలల ప్రైవేట్ లెక్చరర్‌లు భారిగా చేరుకొని సంతాపం ప్రకటించారు. సంతాపం ప్రకటించిన వారిలో వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, కళాశాల యాజమాన్యం, తోటి లెక్చరర్‌లు ఉన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

### ..రాష్ట్ర స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



వరంగల్ ప్రభాతవార్త మే06:

వరంగల్ జిల్లా టిఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్, కార్యదర్శి గాజె వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా టిఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సాధారణ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కెసిఆర్ కెటిఆర్‌తో మాట్లాడు పరిష్కారం అయ్యేలా చూస్తానని అందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు, తోట చందర్ రావు, ధుర్గారావు, సహాయ కార్యదర్శులు మధు చంద్ర, గణేశ్, గంగాధర్, మురళి యాదవ్, మధు, శ్రీనివాస్, నాయకులు నాగేశ్వర్ రావు, సుబ్రమియా, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిగిన సెంట్రల్ లైట్ -వార్త కథనానికి స్పందన



మహబూబాబాద్, నెహ్రుసెంటర్, మే6, ప్రభాతవార్త

గత రెండు రోజుల క్రితం వార్త దినపత్రికలో వెలువడిన 'వెలుగని సెంట్రల్ లైటింగ్' కథనానికి స్పందించిన డిఈ ఉపేందర్ వెంటనే సిబ్బందితో మరామత్తు చేయించారు. దీంతో స్థానిక ప్రజలు, కన్యకా పరమేశ్వరి ఆలయానికి వచ్చే భక్తులు, సమీపంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేవారు హర్షం వ్యక్తం చేశారు. మరామత్తు అనంతరం చికటిగా ఉన్న బజార్ ఒక్కసారిగా వెలుగులతో కాంతులను వెదజల్లుతూ జిగెల్‌మనిపించాయి.

## పూర్తిస్థాయి ఉద్యోగులుగా ప్రభుత్వం ప్రకటించాలి



మహబూబాబాద్ రూరల్, మే6, ప్రభాతవార్త

విధుల్లో చేర్చుకునే ముందు మూడు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామిని అమలు చేయాలని గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమీపంలో సమ్మెలో భాగంగా రోడ్డు శుభ్రం చేస్తూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ఎలాంటి పనులైనా బాధ్యతగా చేయడం జరుగుతుందని అందుకే ప్రభుత్వం ఇచ్చిన మాటను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుందర్‌నాయక్, సురేష్, శ్రీనివాస్, కుమార్, రజిత, లక్ష్మణ్, నరేష్, శేఖర్, వెంకటేశ్, పార్వతి, స్పందన, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా సామాగ్రి పంపిణీ



కురవి, మే6, ప్రభాతవార్త

మండలంలోని నేరడ గ్రామంలో శిక్షణ తీసుకుంటున్న కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, బిఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు, మండలపార్టీ ఉపాధ్యక్షుడు నీలం నాగరాజు, నాయకులు వెంకన్న, నూకల అనిల్, గద్దె లింగన్న, యాకయ్య, బాబురావు, కోచ్ ఇరుగు మధు, పిఈటిలు నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కురవి ఆలయంలో పూజలు చేసిన శ్రీనివాస్

కురవి, మే6, ప్రభాతవార్త

ఇటీవల హాకా చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా కురవిలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామిని హాకా చైర్మన్ మచ్చశ్రీనివాస్ శనివారం దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరభద్రస్వామి వారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళల ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట మాజి ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, కేసముద్రం మార్కెట్ వైస్‌చైర్మన్ రాంపల్లి రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## వేసవిలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మరిపెడ, మే6, ప్రభాతవార్త



వేసవిలో అధిక ఉష్ణోగ్రతకు తట్టుకునేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ప్రాధమిక వైద్యాధికారి రవి తెలిపారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పిహెచ్‌సిలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామి పనులకు వెళ్లే ప్రజలు ఒఆర్‌ఎస్ పాకెట్‌లు తమ వెంట తీసుకెళ్లాలన్నారు. సాధ్యమైనంత వరకు వేసవిలో దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే గొడుగు, మంచినీరు తమ వెంట ఉంచుకోవాలన్నారు. కొబ్బరి బొండాలు ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. ప్రజలు వైద్యుల సలహాలు, సూచనలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

## వేసవిలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, మే6, ప్రభాతవార్త

వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఎండ తీవ్రతను తట్టుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. సుదూర ప్రాంతాల నుండి పట్టణాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలకు కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అలాగే గ్రామపంచాయతీ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఉపాధిహామి పనులు చేసేవారు, మండుటెండలో పనిచేసేవారు ఓఆర్‌ఎస్ పాకెట్స్ తమ వెంట తెచ్చుకోవాలని, తప్పనిసరి పరిస్థితుల్లో అయితే తప్పా బయటకు రావోద్దని వస్తే గొడుగు, మంచినీరు వెంట తీసుకెళ్లాలన్నారు. సాధ్యమైనంత వరకు ఉష్ణోగ్రత తీవ్రంగా ఉన్నప్పుడు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని చెప్పారు.

## న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి



కురవి, మే6, ప్రభాతవార్త

గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సమ్మె శిభిరానికి చేరుకొని వారికి సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం 2019లో పంచాయతీ కార్యదర్శులుగా మూడు సంవత్సరాలు అగ్రిమెంట్ చేసుకొని ఎటువంటి రిమార్క్ లేని వారిని పర్మినెంటన చేస్తామని హామి ఇచ్చి మూడు సంవత్సరాలుపూర్తి అయినా రెగ్యులర్ చేయడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే కార్యదర్శులు సమ్మె చేయడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారిని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మల్లిఖార్జున్, ఉమేష్, గౌరమ్మ, యాకయ్య పాల్గొన్నారు.



# లక్ష్యాల సాధనకు కృషిచేయాలి

**- ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్**

తొర్రూరు రూరల్, మే6, ప్రభాతవార్త



ఉన్నత లక్ష్యాల సాధనకు విద్యార్థులందరు కృషిచేయాలని ట్రైనీ కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శనివారం డివిజన్‌కేంద్రంలో గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ అధ్యక్షతన కొద్దిరోజులుగా కొనసాగుతున్న వేసవి శిక్షణ శిభిరం ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నేర్చుకోవాలన్నారు. విజ్ఞాన సముపార్జనకు పరిమితులు లేవని తెలిపారు. విద్యతోపాటు వివిధ రంగాల్లో పట్టు సాదించాలని సూచించారు. ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కావాల్సిన నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని సూచిం చారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎస్సై గండ్రాతి సతీష్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వే బ్రిడ్జు కాంట ప్రకారమే పిడిఎస్ బియ్యం

తొర్రూరు రూరల్, మే 6, ప్రభాతవార్త

మే మాసము నుండి తొర్రూరు బియ్యం గోదామ్ నుండి రేషన్‌డీలర్లకు సరఫరా చేస్తున్న బియ్యంను తూకం వేసి వేబ్రిడ్జు కాంట ప్రకారమే పంపుతున్నట్లు గోదామ్ ఇంచార్జీ నెహ్రు నాయక్ తెలిపారు. శనివారం ఈ మేరకు నెల్లికుదురు



మండలంలోని పార్వతమ్మగూడెం, రావిరాల, నెల్లికుదురు దుఖానాలను సరఫరా చేశామన్నారు. ఈ సందర్భంగా పార్వతమ్మగూడెం డీలర్ గంగిడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ.....తూకంవేసి బియ్యం ఇవ్వడంతో డీలర్లకు షార్టెజ్ సమస్య తీరనుందని, వేబ్రిడ్జి ప్రకరాం ఇవ్వడం సంతోషింపతగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గోదామ్ సిబ్బంది రమేష్,పలువురు డీలర్లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నెల్లికుదురు/ఇనుగుర్తి, మే 6, ప్రభాతవార్త



నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి పిఏసిఎస్ సొసైటీ, ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో శ్రీరామగిరి పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కజొన్న, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, శ్రీరామగిరి సొసైటీ చైర్మెన్ గుండా వెంకన్న శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ముప్పారం సర్పంచ్ చీకటి ప్రవీణ్,వ్యవసాయ అధికారి రవీందర్‌రెడ్డి,ఏఈఓ ముజాహిద్, సిఈఓ కత్తుల వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నామాల మహేష్, ఆది చందు, రాయిలి గంగాధర్, దర్శనం బిక్షపతి, వెంకటేశ్వర్లు, కట్టమల్లు, రవి, శ్రీను, శేఖర్, ఉపేందర్, యాకన్నతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళ జిల్లా అధ్యక్షురాలిగా శైలజ

తొర్రూరు రూరల్, మే 6, ప్రభాతవార్త



రాష్ట్ర ఎరుకుల సంఘం మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన నడిగడ్డ శైలజ నియమితులయ్యారు. ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాటి కుమార్, ప్రధాన కార్యదర్శి నల్గొండ శ్రీను, జిల్లా అధ్యక్షుడు పేర్ల వీరస్వామిలు శైలజకు శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎరుకల మహిళలను చైతన్యవంతం చేసేందుకు గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తానన్నారు.

## తల్లితండ్రులకు వద్దిరాజు సహోదరులు ఘన నివాళ్ళు

ఇనుగుర్తి, మే 6, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన వద్దిరాజు నారాయణ,వెంకట నర్సమ్మ దంపతులకు కుమారులు ఎంపి వద్దిరాజు రవిచంద్ర విజయలక్ష్మి,వద్దిరాజు కిషన్ శశిరేఖ,వద్దిరాజు దేవేందర్ ఇందిర, వద్దిరాజు వెంకన్న ఉమామహేశ్వరీలు శనివారం వద్దిరాజు నారాయణ,వెంకట నర్సమ్మ దంపతుల స్మృతి వనంలో విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళ్ళుర్పించారు. కాగ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంమూర్తి, పిఏసిఎస్ చైర్మెన్ మర్రి రంగారావు, వద్దిరాజు శ్రీనివాస్, దీకొండ వెంకన్న, భద్రీ,వేం రాంచంద్రారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దంతాలపల్లి, మే 6, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మండల పరిషత్ సమీపంలో శనివారం కారు, బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని నిజాన పురం గ్రామానికి చెందిన పెండ్యాల మనోజ్, పవన్‌లు దంతాలపల్లి నుండి తొర్రూరు వైపు వెళ్తుండగా తొర్రూరు నుండి ఖమ్మం వెళ్తున్న కారు ఢీకొనగా బైక్‌పై ఉన్న ఇద్దరు కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వారిని తక్షణమే 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## బస్తీ దవాఖానకు ప్రభుత్వ స్థలం కేటాయింపు

తొర్రూరు రూరల్, మే 6, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని బస్తీదవాఖాన నిర్మాణం కోసం రెండుచోట్ల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తహశీల్దారు నాగేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం డిప్యూటి డియంహెచ్‌వో మురళీధర్‌కు సంబందిత భూమి పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని రెండు బస్సులు బస్తీ దవాఖానాల ఏర్పాటు నిమిత్తం చెరువు శివారులో 5వందల గజాలు, ఎస్‌బిఐ బ్యాంకు వెనుకాల 400గజాలు కేటాయించినట్లు తెలిపారు. బస్తీ దవాఖాన ఏర్పాటుతో పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, సురేందర్‌రెడ్డి, కమీషనర్ సింగారపు కుమార్, బిఆర్ఎస్ నాయకులు దొంగరి శంకర్, బిజ్జల అనిల్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వినూత్న రీతిలో గౌడన్నల సంబురాలు

నెల్లికుదురు, మే 6,ప్రభాతవార్త



తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ గౌడన్నలకు బీమా కల్పించడంపై మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన గౌడ్‌లు గౌడసంఘం ఆధ్వర్యంలో వినూత్న రీతిలో పలువురు తాటిచెట్టు ఎక్కి ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్,ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్ర పటానికి పాలాభీషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు నాళం వీరన్న, బైరి కొంరయ్య, దొమ్మటి బిక్షపతి,దేశగాని రవి,బాలగాని శ్రీనివాస్,ఎల్లయ్య, మార్క బిక్షం, మద్దెల వినోద్,నలమాస రమేష్,ఉప్పలయ్య,మద్దెల లక్ష్మినారాయణ,బొల్లెపల్లి శంకర్, గుండగాని సాంబయ్య, బైరి వెంకటేష్‌లతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్ట సుఖాల్లో అండగా ఉంటాం

**-జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి**

నెల్లికుదురు, మే 6, ప్రభాతవార్త



బిఆర్ఎస్ కార్యకర్తల కష్టసుఖాల్లో ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అశీస్సులతో అండగా ఉంటామని స్థానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి పార్టీశ్రేణులను ఉత్సహా పర్చారు. శనివారం మండలంలోని ఆలేరు గ్రామంలో బిఆర్ఎస్ మండల యువజన నాయకులు గూదె వీరన్న సహోదరుడు గూదె సంధీప్ కుమార్తె అన్నప్రసన్న కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తరుపున పార్టీ శ్రేణులతో కలిసి నూతన వస్త్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జెపిఎస్‌ల నిరసన

**-వంటావార్పు కార్యక్రమంతో ప్రత్యేకం**

నెల్లికుదురు, మే 6, ప్రభాతవార్త



మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ చేస్తున్న నిరసన కార్యక్రమం శనివారం నాటికి 9వ రోజుకు చేరుకోగా, వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెపిఎస్ జిల్లా అధ్యక్షులు చుక్కల ప్రవీణ్, మండల అధ్యక్షులు రాజేశ్వర్ మాట్లాడుతూ....జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ, 4సంవత్సరాల సర్వీస్‌ను కలుపాలన్నారు.విధియ నిర్వహాణలో మృతిచెందిన జెపిఎస్ కుటుంబాలకు ఎక్సుగ్రేసియాతోపాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గణేష్, కోశాధికారి శరత్, ఉమేష్,చందన, విప్లవ,రమాదేవి,సాగర్, రాకేష్, అశోక్, సంపత్, మణిదీఫ్, లలిత, సరిత, ప్రియాంక,రాజమణి,అశ్విణి,మధు, కళ్యాణ్, యాకుబ్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

దంతాలపల్లి, మే 6, ప్రభాతవార్త



మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్యాధికారి మురళిధర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామాలల్లో వ్యాదులు ప్రబలిస్తున్నందున వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ అధికారి శ్రీకాంత్, జిల్లా కంట్రోలర్ సంజయ్‌బాబునాయక్, వైద్యులు స్పందన, చైతన్య, సిబ్బంది ఉన్నారు.

# గూడూరులో హనుమాన్ శోభాయాత్ర

గూడూరు, మే 6, ప్రభాతవార్త
హనుమాన్ భక్త మండలి ఆధ్వ ర్యంలో శనివారం గూడూరులో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుండి హనుమాన్ విగ్రహాలతో ప్రారంభమైన ఈ యాత్ర గూడూరు, గొల్లగూడెం, చంద్రుగూడెం ప్రాంతాల మీదుగా తిరిగి ఆలయం వరకు కొనసాగింది. హనుమాన్ భక్తుల భజన కీర్తనలు, నృత్యాల నడుమ ఈ యాత్ర ముందుగు సాగగా వాడ వాడనా భక్తులు మంగళహారతులు పట్టి స్వాగతించారు. లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం హనుమాన్ శోభయాత్ర నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నది. ఈ శోభాయాత్రలో గురుస్వాములతో పాటు పెద్ద సంఖ్యలో హనుమాన్ మాలధారులు, బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్‌నాయక్ పాల్గొన్నారు.



# అలరించిన బండ్ల తిరుగుడు వేడుక

## పోటా పోటీగా రాజకీయ ప్రభ బండ్లు
## పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



గూడూరు, మే 6, ప్రభాతవార్త
స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన బండ్లు తిరుగుడు వేడుక పట్టణవాసులను అలరించింది. స్వామి వారి కళ్యాణోత్సవం తెల్లవారి పారువేట పేరుతో ఈ వేడుక నిర్వహించడం బ్రహ్మోత్సవాలలో ఆనవాయితి. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం మొదలై రాత్రి వరకు కొనసాగిన ఈ వేడుక పట్టణంలో సందడి చేసింది. ఈసారి భక్తులతో పాటు రాజకీయపార్టీల వారు కూడా ఉత్సాహంగా పాల్గొనడంతో ఈవేడుక ఎక్కువ సమయంత తీసుకుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంసిపిఐయు పార్టీల ఆధ్వర్యంలో ప్రభ బండ్లు ఏర్పాటు చేసి బండ్లుతిరుగుడు వేడుకలో ప్రదర్శించారు. తమ పార్టీ పాటలు, నినాదాలతో హోరెత్తించారు. ఊరేగింపు మధ్యలో మహబూబా బాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా పాల్గొని సందడి చేసారు. పోటాపోటీగా ప్రభబండ్లను దేవుని శావతో పాటు ముందుకు సాగించే క్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందినఇరు వర్గాల మధ్య వాగ్వివాదాలు, తోపులాటలు జరిగాయి. దీంతో ఈవేడుకలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎమ్మెల్యే రాకతో స్థానిక పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇదిలా ఉండగా బండ్లు తిరుగుడు వేడుకలో భాగంగా స్వామి వారిని అశ్వవాహనంపై అంగడి స్థలం వద్దకు ఊరేగింపుగా తరలించగా అక్కడ మోటారు వాహనాలు, ద్విచక్రవాహనాలతో స్వామి వారి సేవ చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేసారు. అనంతరం స్వామి వారి ఊరేగింపు తిరిగి ఆలయం వరకు కొనసాగగా ఇంటింటికి భక్తులు మంగళహారతులు పట్టి టెంకాయలు

## శ్రమదానంతో జెపిఎస్‌ల నిరసన



గూడూరు, మే 6, ప్రభాతవార్త
తమ సర్వీసులు రెగ్యులర్ చేయాలన్న డిమాండ్‌తో జూనియర్ పంచాయతి కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా రోజుకో రూపంలో నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతి కార్యదర్శులు శనివారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శ్రమదానం చేసి తమ నిరసన తెలిపారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అసంఘటిత కార్మికుల కోసం ఇఫ్టూ పోరాటం



కేసముద్రం, మే 6, ప్రభాతవార్త
రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐఎఫ్‌టియు పోరాటాలు చేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇఫ్టూ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈనెల 4, 5 తేదీలలో కేసముద్రంలో జరగగా పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. కార్మిక వర్గాలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కొరకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించినట్లు తెలిపారు. గ్రామపంచాయతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఆయా ఉద్యోగ సంఘాలన్నీ సంఘటితంగా ఈనెల 9న పంచాయతి అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని, జిఒనం 60ని తక్షణమే అమలు చేస్తూ ఎంపిడబ్ల్యు వ్యవస్థను రద్దు వరచాలని డిమాండ్ చేయాలని కోరారు. కనీస వేతనంగా రూ.19వేలు చెల్లించాలని డిమాండ్ చేసారు. విద్యుత్‌శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఇతర బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేసారు. సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సర్వీసులు రెగ్యులర్ చేయాలని, సంస్థ ప్రైవేటీకరణ చేసే ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రాష్ట్ర కమిటీ సమావేశాలు డిమాండ్ చేసాయని శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య, అనురాధ, విశ్వనాథం, రాసుద్దిన్, శివబాబు, శ్రీధర్, వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వాడకంలో పొదుపు పాటించాలి

కేసముద్రం, మే 6, ప్రభాతవార్త
విద్యుత్ వాడకంలో వినియోగదారులు పొదుపును పాటించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ కోరారు. ఎన్‌పిడిసిఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ పొదుపు, భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం కేసముద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ పొదుపు, విద్యుత్ ప్రమాదాలకు లోను కాకుండా తీసుకునే జాగ్రత్తల పట్ల విద్యుత్ వినియోగదారులకు, ఉద్యోగులకు ఆయన పలు సూచనలు చేసారు. అనంతరం మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించి అక్కడి పరిస్థితులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో హాకా రాష్ట్ర చైర్మన్ మచ్చ శ్రీనివాస్, ఎంపిపి చంద్రమోహన్, జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, సత్యనారాయణరావు, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, ఆత్మ చైర్మన్ నె ప్రూరెడ్డి, సర్పంచ్ భట్టు శ్రీను, రైతుబంధు కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు నజీరహ్మద్ పాల్గొన్నారు.



## సోషల్‌మీడియాలో యువత భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త
టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితో పాటు టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడం కోసం టిఆర్ఎస్ విభాగం యువకులు భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో నియోజకవర్గ యూత్, సోషల్‌మీడియా వారియర్స్‌కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి 1200 నుంచి పాల్గొనగా బిఆర్ఎస్ పార్టీ స్టేట్ సోషల్‌మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి శిక్షణ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఒక విజన్‌గా ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని ఇంకా చేయాల్సిన అభివృద్ధి కోసం కార్యచరణ రూపొందించుకుంటున్నానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిర్విరామంగా కృషిచేస్తూ మేము చేసే అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వరరావు, నల్లబెల్లి మండల అధ్యక్షులు ఊడ్గుల ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.
నల్లబెల్లిలో....
బిఆర్ఎస్ పార్టీ సోషల్‌మీడియా వారియర్స్‌కు సంబంధించిన శిక్షణ తరగతులకు నల్లబెల్లి మండలం నుండి బిఆర్ఎస్ శ్రేణులు, యువజన సంఘాల సభ్యులు సుమారు వెయ్యి మంది సభ్యులు నర్సంపేట పట్టణానికి శనివారం కదిలారు. మండలంలోని నల్లబెల్లి, నారక్కపేట గ్రామాలతో పాటు తదితర గ్రామాల నుండి యువత, పార్టీ నాయకులు తదితరులు బయల్దేరి శిక్షణ తరగతుల్లో పాల్గొన్నట్లు నాయకులు పేర్కొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫేసర్‌గా గురిజాలవాసి నియామకం



నర్సంపేట, మే 6, ప్రభాతవార్త
మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన డా.చింతకాయల శంకర్ ప్రభుత్వ అసిస్టెంట్ ప్రొఫేసర్‌గా నియామకం అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ కళాశాలలో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో నారాయణపేట జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగంలో పనిచేస్తున్న శంకర్‌కు ఈ అవకాశం దక్కింది. ఈ సందర్భంగా గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

## రైతును రాజును చేయడమే సీఎం కేసిఆర్ ద్యేయం

## మండలంలో మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రాయపర్తి, మే 6, ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే, ఆకుటుంబం గ్రామం, రాష్ట్రం దేశం బాగుపడుతుందని, అందుకే సీఎం కేసిఆర్ ఆశీస్సులతో తాను ప్రభుత్వం కూడా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే పాటుపడుతున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాయపర్తి మండలంలో సూర్యతండా జాంబవ రైతు ఉత్పత్తిదారుల సేవా సంఘం, మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఉషోదయ రైతు ఉత్పత్తిదారుల సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాయపర్తి మండలం పెరవాడలో మాక్స్ భవనంలో కుట్టు శిక్షణ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌కట్ చేసి, శిక్షణ ముగించుకున్న మహిళలో కొద్దిసేపు మాట్లాడారు. శిక్షణ తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు, ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం సహా, దేశం బాగుపడుతుందన్నారు. సహజంగా మహిళల్లో పొదుపు, మదుపు, నిర్వాహణ అద్భుతంగా ఉంటాయని చెప్పారు. అందుకే సీఎం కేసిఆర్ మహిళా సాధికారత మీద ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పేదరిక నిర్మూళన సంస్థ ద్వారా స్త్రీనిధి సంస్థ ద్వారా డ్రాక్రా మహిళలకు పావలా వడ్డీ, వడ్డీలేని, బ్యాంకు లింకేజీ రుణాలు అందచేస్తున్నామన్నారు. మహిళలు రికవరి బాగుండటం వల్ల బ్యాంకులు కూడా ఎంత అడిగితే అంతా మహిళలకు ఇస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో మొదటిసారిగా పైలెట్ ప్రాజెక్టుగా పాలకుర్తి నియోజకవర్గంలు ఉచిత కుట్టు శిక్షణ ఉచితంగా కుట్టు మిషన్‌ల పంపిణి కార్యక్రమం చేపట్టి విజయవంతంగ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. రూ. ఐదు కోట్ల నిధులతో మూడు వేల మందికి ఈ శిక్షణ ఇస్తున్నామని ఈ విడుత పూర్తి కాగానే మిగతా 7వేల మందికి శిక్షణ ఇస్తామని, మిషన్లు కూడా పంపిణి చేస్తామని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కనీసం పదివేల మంది అవసరం ఉదని ఇప్పటికిప్పుడు శిక్షన పూర్తి చేస్తున్న వాళ్లందరికి దాదాపు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. అలాగే యువకుల కోసం కూడా ఇలాంటి ఉపాధి ఉద్యోగావకాశాలు లభించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారు ధాన్యం మొక్కల కొనుగోలు కేంద్రాలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆయా రైతుల పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదని మంత్రరి ఎర్రబెల్లి చెప్పారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్న వైనాన్ని చూసిన సీఎం ధాన్యం మక్కలను కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే రైతులకు ఎదురు పెట్టుబడి సత్ ఉన్న సీఎం ఉచిత విద్యుత్, సాగునీరు, సమృద్ధిగా అందిస్తున్నారన్నారు. ఈదశలోనే ప్రభుత్వానికి భారమైనప్పటికి నష్టాలను భరిస్తూ రైతుల కొనుగోలు సీఎం ఇదంతా చేస్తున్నారన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిన మనసున్న మహారాజు సీఎం కేసిఆర్ అన్నారు. అలాగే ముందుగా కొనబోమని చెప్పినప్పటికి, రైతుల కోసమే మక్కలను కొనుగోలు చేస్తున్నారని, నష్టపరిహారాన్ని ఎకరాకు రూ.10వేలు ఇస్తున్నది. కూడా ఒక్క తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. అనంతరం జీవో నెంబర్ 58, 59 ప్రకారం ఇండ్ల పట్టాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్సవ కోట, డిఆర్‌డివో సంపత్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహానాయక్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో జీ.కిషన్‌నాయక్, ఏటీఎం పులుసు అశోక్, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపిటిసిలు బిల్లా రాధిక, ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, కుందూరు యాదగిరిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఉషోదయ మహిళా రైతు ఉత్తి దారుల సంఘం అధ్యక్షురాలు మమత తదితరులు పాల్గొన్నారు.





# జూనియర్ సివిల్‌కోర్టు జడ్జిగా మట్ట సరిత



**తొర్రూరు రూరల్, మే 6, ప్రభాతవార్త**

స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా మట్ట సరిత శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. హన్మకొండ నుండి బదిలీపై తొర్రూరుకు వచ్చిన సందర్భంగా బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కక్షిదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.లాలునాయక్, కార్యదర్శి డి.నాగేశ్వర్, న్యాయవాదులు వెంకన్న, ఐలోని శ్రీనివాస్, రామకృష్ణ, అశోక్, శ్రీశైలం, భాస్కర్, గౌస్, విజయ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చేతుల మీదుగా కెసిఆర్ కప్పు ప్రధానం

## బహుమతి అందుకుంటున్న జయగిరి టీం సభ్యులు



**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 06:**

ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్, కాకతీయ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసిఆర్ ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శుక్రవారం ఐటి శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలోని ఎర్రగట్టుగుట్ట సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాలలో కెటిఆన్ పర్యలనలో భాగంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవం కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను అందజేశారు.

సుమారు 55 నిర్విరామంగా వర్ధన్నపేట వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల స్థాయిలో నిర్యహించిన ఈ పోటీల్లో 100కు పైగా టీంలు పోటీపడ్డాయి. సూపర్ 8 కె 8 టీములు చేరుకొని పోటీ పడగా అందులో గగులోత్ నాయక్ తండ టీం ప్రథమ స్దానం జయగిరి గ్రామ రెండవ స్థానంలో నిలిచాయి. ప్రథమ స్థానానికి కప్పుతో పాటు లక్ష 16 రూపాయలు రెండవ స్థానానికి 50వేల 16 రూపాయలు బహుమతులను అందజేశారు. ఆరూరి గట్టుమల్లు ఆధ్వర్యంలో అరూరి విశాల్ చేపడుతున్న సేవలను కటీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే సతీష్ బాబు లతోపాటు స్థానిక నాయకులు కార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్ రజిత సిరంగి సునీల్ కుమార్ శోభారాణి లతోపాటు 66వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ ఒకటో డివిజన్ అధ్యక్షుడు నరేడ్ల శ్రీధర్ వీసం సురేందర్ రెడ్డి పల్లాల శ్రీకాంత్ శ్రావన్ బోడ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను విస్తరించారు.. డ్రైనేజి వ్యవస్థను మరిచారు



**నల్లబెల్లి, మే 6, ప్రభాతవార్త**

తాలం వేసితిని గొల్లం మరిచితిని అన్న చందంగా మండల కేంద్రం, ఎక్కడి మురికి నీరు అక్కడే తిష్ట, దుర్వాసాన దోమలకు నిలయంగా, దుర్వాసనకు అడ్డాగా మారిన వైనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంతో పాటు మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టి రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండల కేంద్రానికి సంబందించి శనిగరం క్రాస్ జాతీయ రహదారి నుండి దుగ్గొండి మండల కేంద్రం వరకు కోట్ల రూపాయల వ్యయంతో ఇటీవల పనులు చేపట్టి రోడ్డు విస్తరణను సర్వాంగ సుందరంగా పటిష్టంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా తాలం వేసితిని గొల్లం మరిచితిని అనే సామెత చందంగా రోడ్లు విస్తరించారు. డ్రైనేజి ఏర్పాటును మరిచారు అనే విషయంలో మండల కేంద్రం వాసులు గుస గుసలాడుతున్నారు. గత ఆరు నెలల నుండి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై మూడు నెలల క్రితం పూర్తయ్యాయి. జిల్లాలో ఏ మండల కేంద్రానికి లేని విధంగా నల్లబెల్లి మండల కేంద్రంలో రోడ్డు డివైడర్లతో పాటు విశాలమైన సీసీ రోడ్లు సంబందిత శాఖ సహకారంతో ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కడి మురికి నీరు అక్కడే తిష్టవేసి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలకు నిలయంగా మారి అనారోగ్య పాలవుతున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలకు డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో లోతట్టుగా ఉన్న ఇండ్లలోకి వర్షాపు నీరు, మురికి నీరు చేరి బాధితులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ సంఘటనపై మార్చి నెలలో స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యఓతన గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధి కమిటి, పంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో ఏప్రిల్ 5వ తేదిలో లోపు డ్రైనేజి ఏర్పాటుకు అడ్డంగా ఉన్న కట్టడాలు, భవనాలను సంబందిత యజమానులు స్వచ్చందంగా తొలగించుకోవాలని లేని పక్షంలో నిర్మాణ పనులు చేపట్టే అధికారుల ద్వారా తొలగించాల్సి వస్తుందని తీర్మాణం చేసినప్పటికి ఇప్పటికి కొంత మంది వ్యక్తులు అడ్డుగా ఉన్న కట్టడాలు తొలగించకపోవడంతో లోతట్టు ప్రాంతాలలోని గృహాలకు ఇటీవల కురిసిన వర్షాలతో మళ్లి మురికి నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాదితులు వాపోతున్నారు. ఇంత సర్వాంగ సుందరంగా రోడ్డు విస్తరణ పనులు ఏర్పాటు చేసి సైడు డ్రైనేజి పనులను చేపట్టక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు సూటి ప్రశ్న వేస్తున్నారు. డ్రైనేజి ఏర్పాటుకు అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగించక పోవడం పట్ల రహస్యం ఏమిటని పలువురు గుస గుసలాడుతున్నారు. ఏదేమైనప్పటికి మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి సంబందించిన ఇరువైపుల సైడు డ్రైనేజి పనులను వెంటనే ఏర్పాటు చేసి దుర్గందం, దోమల నిలయాలను తొలగించి ప్రజలకు అంటువ్యాదులు ప్రభలకుండా చూడాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని, సంబందిత శాఖ అధికారులు కోరుతున్నారు.



# సీఎం కప్ క్రీడలపై సమీక్షా సమావేశం

**నర్సంపేట, మే 6, ప్రభాతవార్త**

సీఎం కప్ 2023 క్రీడా కార్యక్రమాల ఏర్పాటుపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపిడివో శ్రీనివాసరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జూనియర్ పాఠశాలలు, మున్సిపాలిటి పరిధిలో ఉన్న 18 నుంచి 36 సంవత్సరాల లోపు మహిళలు, పురుషులు ఈ నెల 15, 16, 17వ తేదిల్లో నిర్వహించే పోటీల్లో భాగస్వాములు కావాలన్నారు. ఈ ఆటలలో కబడ్డీ, రన్నింగ్, ఫుడ్‌బాల్, కోకో, వాలిబాల్, ఉంటాయన్నారు. ఆటలను విజయవంతం చేయడం కోసం అందరి సహకారం అవసరమన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రాంమూర్తి, ఎంపిడివో సునిల్‌రాజ్, ఎస్ఐ లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పిఈటిలు పాల్గొన్నారు.